తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
11, జూలై, 2026

## 30 నెలల్లో వనపర్తికి రూ.2,147 కోట్ల అభివృద్ధి




**- 13,167 మందికి రూ.79.89 కోట్ల సంక్షేమ సాయం పంపిణీ**
**- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**
**- 17వ విడత సీఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**
**- అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే**
**- ప్రతిపక్ష బీఆర్ఎస్‌పై విమర్శలు**

**వనపర్తి,బ్యూరో జూలై 10 (జనంసాక్షి):** గత 30 నెలల కాలంలో వనపర్తి నియోజకవర్గంలో రూ.2,147 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టి, అభివృద్ధి--సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్తున్నామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన 17వ విడత ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్), కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వనపర్తి నియోజకవర్గ ప్రజలకు ప్రజాప్రతినిధిగా కాకుండా ప్రజల పెద్ద జీతగాడిగా సేవ చేస్తున్నానని అన్నారు. గ్రామాలు, పట్టణాల సమగ్రాభివృద్ధితో పాటు రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, వృద్ధులు, దివ్యాంగులు, పేద కుటుంబాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, ఆరోగ్య సేవల బలోపేతం, మహిళా సంఘాలకు చేయూత వంటి పథకాలు ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు.

**ప్రతిపక్ష బీఆర్ఎస్‌పై ఎమ్మెల్యే విమర్శలు గుప్పించారు...**

ఫోన్ ట్యాపింగ్ వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, బీఆర్ఎస్ పాలనలో అవినీతి, భూకబ్జాలు, అధికార దుర్వినియోగం పెరిగిపోవడంతో ప్రజలే ఆ ప్రభుత్వాన్ని తిరస్కరించారని ఆరోపించారు. రాష్ట్రాన్ని భారీ అప్పుల పాలు చేసిన గత ప్రభుత్వానికి ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ కీలకపాత్ర పోషించిందని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఆర్థిక క్రమశిక్షణతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమర్థంగా అమలవుతున్నాయని తెలిపారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వంటి మహనీయులను గౌరవించడం ప్రతి తెలంగాణ బిడ్డ బాధ్యత అని అన్నారు.

**రూ.79.89 కోట్ల సంక్షేమ సాయం...**

2026 జూలై 10 నాటికి వనపర్తి నియోజకవర్గంలో మొత్తం 13,167 మంది లబ్ధిదారులకు రూ.79,89,25,560 విలువైన ఆర్థిక సహాయం అందించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద 7,371 మందికి రూ.18.05 కోట్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద 5,385 మందికి రూ.53.91 కోట్లు, ఎల్ఓసీ పథకం ద్వారా 411 మందికి రూ.7.92 కోట్ల వైద్య సహాయం అందించినట్లు తెలిపారు. తాజా విడతలో సీఎంఆర్ఎఫ్ కింద 283 మందికి రూ.1.04 కోట్లు, కళ్యాణలక్ష్మి-షాదీ ముబారక్ కింద 347 మందికి రూ.3.47 కోట్లు, ఎల్ఓసీ కింద 72 మందికి రూ.1.45 కోట్ల విలువైన సహాయాన్ని పంపిణీ చేసినట్లు వివరించారు.వనపర్తి పట్టణంతో పాటు వనపర్తి, పెద్దమందడి, ఖిల్లాఘనపురం, గోపాల్పేట, రేవల్లి, ఏదుల, శ్రీరంగాపూర్, పెబ్బేరు మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్వయంగా చెక్కులు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి అర్హుడికి ప్రభుత్వ సహాయం అందేలా కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అభివృద్ధి-సంక్షేమం రెండింటినీ సమాన ప్రాధాన్యంతో ముందుకు తీసుకెళ్తూ వనపర్తిని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్పర్సన్ మాధవి లత వైస్ చైర్మన్ మధు గౌడ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు పాకనాటి కృష్ణ, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బి కృష్ణ, పందెం సుఖేందర్ రెడ్డి కార్యకర్తలు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, లబ్ధిదారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పిల్లల చేతుల్లో పనిముట్లు కాదు... పుస్తకాలే ఉండాలి

**- ఆపరేషన్ ముస్కాన్-XIIలో 10 రోజుల్లో 34 మంది చిన్నారుల రక్షణ**
**- జిల్లా వ్యాప్తంగా 22 కేసులు నమోదు**

**మెదక్ బ్యూరో, జూలై 10 (జనంసాక్షి):** బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో కృషి చేయాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా జూలై 1 నుంచి కొనసాగుతున్న ఆపరేషన్ ముస్కాన్-XII కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని హోటళ్లు, ఇటుక బట్టీలు, నిర్మాణ పనులు, వ్యాపార సంస్థలు తదితర ప్రాంతాల్లో బాల కార్మికులను గుర్తించి వెంటనే రక్షించి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) ఎదుట హాజరుపరిచి, అనంతరం తల్లిదండ్రులకు లేదా అవసరమైతే సంరక్షణ గృహాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. చదువుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు ఉన్న చిన్నారులకు ప్రభుత్వ వసతి గృహాల్లో ప్రవేశం కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి చిన్నారి బాల్యం విద్యకే అంకితం కావాలని, పిల్లల చేతుల్లో పనిముట్లు కాకుండా పుస్తకాలే ఉండేలా సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.



ఆపరేషన్ ముస్కాన్-XII ప్రారంభమైనప్పటి నుంచి పదిరోజుల్లో జిల్లాలో 34 మంది చిన్నారులను రక్షించి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరిచిన అనంతరం తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి అప్పగించినట్లు తెలిపారు. అలాగే బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై జిల్లా వ్యాప్తంగా 22 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. బాల కార్మికులను పనిలో ఉంచుకునే యజమానులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన అదనపు ఎస్పీ, ఈ ప్రత్యేక కార్యక్రమం నెల రోజుల పాటు కొనసాగనున్నందున అన్ని శాఖలు ప్రతిరోజూ మండలాలు, గ్రామాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ జార్జ్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సతేంద్ర ప్రసాద్, విద్యాశాఖ, కార్మికశాఖ అధికారులు, ఎన్‌జీఓ ప్రతినిధులు, అలాగే రెండు డివిజన్‌లకు చెందిన ఆపరేషన్ ముస్కాన్ బృందాలు పాల్గొన్నారు.

## తాటి-ఈత వనాన్ని గౌడ కులస్తులకు అప్పగించాలి

**- అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేసి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**- మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు గౌడ సంఘం సభ్యుల వినతి**



**బెజ్జంకి,జూలై 10,(జనంసాక్షి):** మండల కేంద్రంలోని 653 సర్వే నంబర్‌లో గల తాటి--ఈత వనాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు,అక్రమ రిజిస్ట్రేషన్‌ను వెంటనే రద్దు చేసి గౌడ కులస్తులకు అప్పగించాలని గౌడ సంఘం నాయకులు శుక్రవారం రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు వినతిపత్రం అందజేశారు.హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి గౌడ సంఘం నాయకులు తమ సమస్యను క్షుణ్ణంగా వివరించారు.గౌడల జీవనాధారమైన తాటి-ఈత వనాన్ని కొందరు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని,ఇటీవల వనాన్ని తగలబెట్టిన ఘటనపై కూడా సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సమస్యను పరిశీలించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు గౌడ సంఘం నాయకులు తెలిపారు.

## ఏడాదైనా అమలకు నోచకోని భూభారతి చట్టం..

**- అసహనంలో రైతులు**
**- భూ సమస్యల వైపు కన్నెత్తి చూడని రెవెన్యూ అధికారులు**
**- దశాబ్దాల కాలం నుంచి పరిష్కారానికి నోచుకోని వైనం..**
**- ఖరీఫ్ ఖాతాలోకి పట్టా భూములు**
**- పంపకాలకు అమ్మకాలకు నోచుకోని పట్టా భూములు**
**- అధికారులు చేసిన తప్పులకు కొత్త పట్టా బుక్కులు అందని రైతులు**




**కోహిర్, జూన్ 10 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో కలిపి, 'భూభారతి' చట్టం ద్వారా ప్రతీ రైతు భూ సమస్యను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. భూభారతి వ్యవస్థను ప్రవేశపెట్టి ఏడాది గడుస్తున్నా, మర్పల్లి మండలంలోని రైతుల భూ సమస్యలు ఇప్పటికీ అపరిష్కృతంగానే మిగిలిపోయాయి. అధికారులు మారుతున్నా, వ్యవస్థలు మారుతున్నా తమ తలరాతలు మారడం లేదనీ ఇక్కడి రైతాంగం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తోంది. అసైన్మెంట్ గా మారిన పట్టా భూములు, మండలంలో ప్రధానంగా ఖరీఫ్ ఖాతా, సొంత పట్టా భూములు కూడా రికార్డుల్లో తప్పుల తడకగా మారి అసైన్మెంట్ (ప్రభుత్వ) భూములుగా నమోదవుతున్నాయి. దీనివల్ల తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములపై రైతులకు హక్కులు కోల్పోయే పరిస్థితి వచ్చింది. గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో పంపిణీ చేసిన భూములకు ఇప్పటివరకు ఆన్లైన్ రికార్డుల్లో చోటు దక్కక పోవడం గమనార్హం. అధికారులు చేసిన తప్పులకు అవసరానికి అమ్ముకోలేక.. అప్పు పుట్టక. భూ పంపకాలు జరగక, ఆన్లైన్ సమస్యల కారణంగా కనీసం అత్యవసర సమయాల్లో పిల్లల చదువులకు, పెండ్లిలకు, వైద్య ఖర్చులకు భూములు అమ్ముకుందామన్నా కుదరని పరిస్థితి నెలకొంది. బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకుందామన్నా ఆన్లైన్ రికార్డులు సరిగ్గా లేకపోవడంతో బ్యాంకర్లు నిరాకరిస్తున్నారు. ముఖ్యంగా తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న దళిత రైతుల భూ సమస్యలు దశాబ్దాలుగా నలుగుతూనే ఉన్నాయి కానీ తార్కాణానికి నోచుకోవడం లేదు అనే ఆరోపణలు ఉన్నాయి .ఇప్పటికైనా ఉన్నతాధికారులు, రెవెన్యూ యంత్రాంగం వెంటనే స్పందించి, మండలంలో ఏడాది క్రితం ప్రత్యేక రెవెన్యూ సదస్సుల లో వచ్చిన దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానిక రైతులు కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి సమస్యనూ పరిశీలించి, లోపాలను సవరించి కోహిర్ మండలాన్ని "భూ సమస్యలు లేని మండలంగా తీర్చిదిద్దాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# చీకటిలో గద్వాల కూడళ్లు : అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

**- గద్వాలలో వీధిదీపాల వెలవెల**

**- విన్నవించినా కదలని మున్సిపల్ యంత్రాంగం!**



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 10(జనంసాక్షి):** కేంద్రంలోని పలు ప్రధాన కూడళ్లు (జంక్షన్లు) గత కొన్ని రోజులుగా చీకటిలో మగ్గుతున్నాయి. వీధి దీపాలు వెలగకపోవడంతో వాహన దారులు, కాలినడకన వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యపై స్థానికులు అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ, మున్సిపల్ యంత్రాంగం 'నిమ్మకు నీరెత్తినట్లు' వ్యవహరిస్తోందని పట్టణ ప్రజలు మండిపడుతున్నారు.ప్రధాన సమస్యలువెలుగు లేని జంక్షన్లు: జిల్లా కేంద్రంలోని కీలక కూడళ్లలో హైమాస్ట్ లైట్లు, వీధి దీపాలు పనిచేయడం లేదు.ప్రమాదాల భయం: రాత్రి వేళల్లో రోడ్లు కనిపించకపోవడంతో వాహనదారులు గుంతల పడి ప్రమాదాలకు గురవుతున్నారు.మహిళల భద్రతలకు భద్రత లేదని,చీకటిని ఆసరాగా చేసుకుని అసాంఘిక కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉందని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పట్టించుకోని యంత్రాంగం పట్టణ ప్రజలు, కాలనీ వాసులు మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి నేరుగా ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. "సమస్యను పరిష్కరిస్తాం" అని చెప్పడమే తప్ప, క్షేత్రస్థాయిలో దీపాలు అమర్చ డానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తు న్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే మూలన పడ్డ వీధి దీపాలను పునరుద్ధరించాలని గద్వాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. చీకటి రాజ్యంపై, అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం, రెండు రోజుల్లో వీధి దీపాలు వెలగకుంటే మున్సిపల్ ఆఫీస్ ముట్ట డిస్తామని, కేంద్రంలోని పలు ప్రధాన కూడళ్లు గత కొన్ని రోజులుగా పూర్తిగా చీకటిమయంగా మారాయి. ముఖ్యంగా నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే రైల్వే స్టేషన్ రోడ్డు, చారిత్రాత్మక గద్వాల కోట పరిసర ప్రాంతాలు, పాత బస్టాండ్ చౌరస్తాలలో వీధి దీపాలు వెలగకపోవడం తో వాహనదారులు, కాలినడకన వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై స్థానికులు అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ, మున్సిపల్ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని పట్టణ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాల పొంచి ఉన్న భయం చీకట్లో రైల్వే స్టేషన్, కోట పరిసరా లలో రాత్రి వేళల్లో రైళ్లకు వచ్చి వెళ్లే ప్రయాణికులు, కోట మైదానం వైపు వెళ్లే వారు తీవ్ర భయాందోళనల మధ్య రాకపోకలు సాగిస్తు న్నారు. లైట్లు లేకపోవడంతో రాత్రి వేళల్లో నిత్యం ప్రమాదాలు రోడ్లు సరిగ్గా కనిపించక వాహనదారులు అదుపుతప్పి గుంతల్లో పడు తున్నారు. అసాంఘిక కార్యకలాపాలను కోట పరిసరాల్లో చీకటిని ఆసరాగా చేసుకుని దొంగతనాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉందని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల్లో సమస్య తీరనిచో మున్సిపల్ కార్యాలయం ముట్ట డిస్తామని, పట్టణ ప్రజలు మున్సిపల్ అధికారులకు నేరుగా ఫిర్యాదులు చేసినా క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని. "సమస్యను పరిశీలిస్తాం" అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప, లైట్లను పునరుద్ధ రించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజలు, ప్రజా సంఘాలు మున్సిపల్ యంత్రాంగానికి తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. రాబోయే రెండు రోజుల్లో రైల్వే స్టేషన్, కోట ప్రాంతా లతో పాటు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో వీధి దీపాలను పునరుద్ధ రించకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తేల్చి చెప్పారు.

# సర్ హెల్ప్‌డెస్క్ పరిశీలించిన తహసిల్దార్



**మక్తల్, జూలై 09 (జనంసాక్షి):** మక్తల్ మున్సిపాలిటీ 16వ వార్డులో సర్ ప్రక్రియపై అవగాహన కల్పించడంలో భాగంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను గురువారం తహసిల్దార్ సతీశ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక వార్డు కౌన్సిలర్ సైతం పాల్గొని, హెల్ప్ డెస్క్ తీరు తెన్నుల గురించి వివరించారు. సర్ ప్రక్రియ లో భాగంగా ఒక్క ఓటు కూడా కోల్పోకుండా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి, అవసరమైన అన్ని పత్రాలను సిద్ధంగా ఉంచు కొని, పూర్తి సమాచారం బీఎల్వోలకు అందించి, ఫారాలను నింపి, ఓటు హక్కు కోల్పోకుండా చూసుకోవాలని సూచించారు. నిర్ణీత గడువులోగా ఫారాలను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అల్వారి రవికుమార్, స్థానిక నాయకులు రాజశేఖర్, తౌఫిక్ అహ్మద్, మహమ్మద్ యూసుఫ్, నాదర్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

**- బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు దిలీప్ రెడ్డి**



**పెబ్బేరు, జూలై 10 (జనంసాక్షి):** ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం అని పెబ్బేరు పట్టణ అధ్యక్షులు దిలీప్ కుమార్ అన్నారు. శుక్రవారం సర్ కార్యక్రమంలో భాగంగా పెబ్బేర్ పట్టణంలో5, 6వ వార్డ్ లో ప్రతి ఇంటికి తిరుగుతూ సర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించారు. ఈనెల 24వ తేదీ వరకు ఓటు వివరాలు పొందుపరుస్తూ బిఎల్ఓలకు అందజేయాలని, నిర్లక్ష్యం చేస్తే ఓటు కోల్పోయే ప్రమాదం ఉందని చెప్పారు. తెలి సిన ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రామకృష్ణ చిన్నయ్యల రెడ్డి సహదేవ్ రమేష్ గౌడ్ మోహన్ బలరామ్ సురేష్, శ్రీనివాస్ రెడ్డి బసవరాజ్ గౌడ్ నాగి రెడ్డి, సురేష్, అఖిలచారి పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు

**- కేక్ కట్ చేస్తూ మత్సకారుల దినోత్సవం జరుపుకున్న మత్స్యకారులు**



**మక్తల్, జూలై 10 (జనంసాక్షి):** జాతీయ మత్స్యకారుల దినోత్సవం సంద ర్భంగా శుక్రవారం నియోజకవర్గ కేంద్రం లోని మత్స్యశాఖ భవన్‌లో మత్స్యకారుల దినోత్సవం వేడుకలను సొసైటీ అధ్యక్షులు కోళ్ల వెంకటేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహిం చారు. ముందుగా జాతీయ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా సముద్రం, నదులు, చెరువులు ఆధారంగా జీవనం సాగిస్తున్న మత్స్యకారుల సేవలను గుర్తు చేసుకుంటూ అసువులు బాసిన వారికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు.

దేశ ఆర్థిక వ్యవస్థలో, ఆహార భద్రతలో, గ్రామీణ ఉపాధి కల్పనలో మత్స్యకారుల పాత్ర ఎంతో కీలకమైనది. ఈ రంగం ద్వారా లక్షలాది కుటుంబాలకు జీవనోపాధి లభిస్తోం దని అధ్యక్షులు కోళ్ల వెంకటేష్ అన్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలను అమలు చేస్తున్నాయి. మత్స్యరంగ అభివృద్ధి, ఆధునిక సాంకేతికత వినియోగం, మత్స్య నిల్వ, మార్కెటింగ్ వ్యవస్థ బలోపేతం దిశగా చర్య లు కొనసాగుతున్నాయని అన్నారు. మత్స్య కారుల భద్రత, ఆదాయ స్థిరత్వం, యువతకు ఉపాధి అవకాశాల పెంపు ఈ దినోత్సవం ముఖ్య మైనదని అన్నారు. మత్స్య సంపద పరిరక్షణ, జలవనరుల సుస్థిర వినియోగం, మత్స్యకారుల జీవిత ప్రమాణాల మెరుగుదల మనందరి బాధ్యత అని ఈ సందర్భంగా గుర్తుచేశారు. మత్స్యకారుల కష్టానికి గౌరవం, అభివృద్ధికి మద్దతు, సంక్షేమానికి అండగా నిలవడం ద్వారా సమర్థవంతమైన మత్స్య రంగం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యక్షులు వాకిటి శ్యామ్, ప్రధాన కార్యదర్శి చందాపురం చంద్రశేఖర్, డైరెక్టర్లు కర్ని గోపి, వాకిటి అంజయ్య ఆచారి, కట్ట వెంకటేష్, మామిళ్ల పృథ్వీరాజ్, ఆలంపల్లి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికులకు జిఓ 06ను అమలు చేయాలి

**- టియూసిఐ రాష్ట్ర అధ్యక్షులు సూర్యం**



**మక్తల్, జూలై 10 (జనంసాక్షి):** మక్తల్ పట్టణ కేంద్రం లోని సత్య సాయి టెంపుల్ లో తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్ట్ & అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (అనుబంధం TUCI) ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంజనేయులు అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా కె సూర్యం, వక్తలుగా ఎస్ కిరణ్ టియూసిఐ జిల్లా అధ్యక్షులు, కొలిమి రాములు టియూసిఐ జిల్లా కోశాధికారి, + నర్సింహా రెడ్డి టియూసిఐ జిల్లా నాయకులు మాట్లా డుతూ తెలంగాణ ముఖ్యమంత్రి పెంచిన వేతనాలు ఒకటో తారీకు రాకపోవడం అట్లాగే మిషన్ భగీరథ కార్మికులకు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులుగా గుర్తించకపోవడం చాలా సిగ్గుచేటు. కార్మికులు నిత్యం ప్రతిరోజు గ్రామాలలో నీటి సరఫరా చేస్తున్నారు. ముఖ్యమంత్రి జీవో 6 ప్రకారం పెంచిన జీతాలను మాకు వర్తింపజేసి ప్రతినెల 1 తేదీన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ సత్యసాయి సెగ్మెంట్ కాంట్రాక్టర్ రాజశేఖర్ 24 నెలల పిఎఫ్, ఈఎస్ఐ చెల్లించకుండా నిర్లక్ష్యం చేసి కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి ప్రకటన కార్మికులకు ఆశ లేపిన కానీ మిషన్‌భగీరథ కార్మికులకు నిరాశగానే మిగిలిపోయింది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రాజప్ప, మహేష్, లక్ష్మణ్, బ్రహ్మానందం, రాజు, మునీర్, ఫసియొద్దీన్, కాసీం, పరుశురాం,రవి, రవి పసాద్, నారాయణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుచినేర్లలో 'హక రైతు సేవా కేంద్రం' ప్రారంభం



**కేటీదొడ్డి, జూన్ జూలై 10 (జనంసాక్షి):** నియోజకవర్గం, కేటీ దొడ్డి మండలం కుచినేర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన 'హక రైతు సేవా కేంద్రం'ను స్థానిక ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు రిబ్బన్ కటింగ్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సేవా కేంద్రం యజమాని ఎమ్మెల్యేను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే గారు తన చేతుల మీదుగా రైతులకు ఫర్టిలైజర్ (ఎరువుల) బస్తాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, సర్పంచ్ కృష్ణ, మాజీ సర్పంచ్ వెంకట కిషన్ రావు, నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్, తిక్కన, హరి ప్రసాద్ గౌడ్, కర్రెప్ప, రాముడు, పలువురు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**- కుటుంబానికి అండగా నిలిచిన 2009-2010 టెన్త్ క్లాస్ బ్యాచ్**



**మహమ్మదాబాద్, జూలై10 (జనంసాక్షి):** కష్టకాలంలో తోటి స్నేహితుడికి అండగా నిలుస్తూ చిన్ననాటి స్నేహితులు మాన వత్వాన్ని చాటుకున్నారు. మండలంలోని గాధిర్యాల్ గ్రామానికి చెందిన,తమ పదో తరగతి సహచరుడి భార్య రుక్మమొల్ల అనిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. వీరికి ఓ కూతురు-07-10 నెలల కుమారుడు ఉన్నారు. కుటుంబము ఆర్థిక పరిస్థితులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. విషయం తెలుసుకున్న 2009-2010 పుట్టపహాడ్ పాఠశాల చదువుకున్న టెన్త్ క్లాస్ బ్యాచ్ స్నేహితులు తీవ్రంగా కలత చెందారు. చిన్నప్పటి నుంచి ఒకే పాఠశాలలో కలిసి చదువు కోవడం,ఆటపాటల్లో పాల్గొనడం,కష్టసుఖాలను పంచుకోవడం ద్వారా ఏర్పడిన స్నేహబంధాన్ని మరోసారి నిలబెట్టారు.ఆపదలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా ఇస్తూ..పదో తరగతి స్నేహితులందరూ కలిసి తమకు తోచినంత విరాళాలను సేకరించి.పోగుచేసిన డబ్బులతో రూ. 11వేల నగదును స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు.

## దోమల నివారణతో ఆరోగ్య రక్షణ : మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్



**పెబ్బేరు, జూలై 10 (జనంసాక్షి):** దోమల నివారణతోనే ఆరోగ్య రక్షణ ఉంటుందని పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 6వార్డులో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 'ఫ్రైడే-డ్రైడే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, మున్సిపల్ కమిషనర్ గణేష్ బాబు, స్థానిక కౌన్సిలర్ తాటికొండ కృష్ణ హాజరయ్యారు.

వార్డులోని పలు వీధుల్లో పర్యటించి, ఇళ్ల మధ్య నిలిచిన నీటిని పరిశీలించారు. అనంతరం చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకరమైన దోమల వ్యాప్తిని అరికట్టడానికి శుక్రవారం రోజున ఇళ్లలోని కూలర్లు, సిమెంట్ తొట్లు, పూల కుండీలలోని నీటిని తప్పనిసరిగా తొలగించి 'డ్రైడే' పాటించాలన్నారు. మున్సిపల్ మేనేజర్ గణేష్ మాట్లాడుతూ.. మున్సిపల్ సిబ్బంది నిరంతరం దోమల నివారణకు ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్ చల్లే పనులను చేపడుతున్నారని, ప్రజలు కూడా సిబ్బందికి సహకరించాలని కోరారు. కౌన్సిలర్ తాటికొండ కృష్ణ మాట్లాడుతూ తమ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## నీటిని పొదుపుగా వాడుకుందాం : మున్సిపల్ కమిషనర్ ఎం.గిరీష్




**జడ్చర్ల, జూలై 10 (జనంసాక్షి):** వర్షపు నీటిని పొదుపుగా వాడుకుంటూ, ప్రతి నీటిబొట్టును బాధ్యతతో కాపాడాలని మున్సిపల్ కమిషనర్ ఎం. గిరీష్ సిబ్బందికి సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం జల్ సంచయ్ జన భాగీదారి కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది నీటి సంరక్షణపై ప్రత్యేక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షపు నీరు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన సంపద అని, దీనిని వృథా చేయకుండా భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. నీటి సంరక్షణపై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించేలా కృషి చేయాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో మేనేజర్ లక్ష్మన్న, రెవెన్యూ ఆఫీసర్ సలాం, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నాగేష్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రాల పంపిణీ విజయవంతం చేయండి



**మల్దకల్, జులై 10(జనంసాక్షి):**
మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారంనూలి పురుగులు మాత్రాల పంపిణీ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఈనెల 13వ తేదీన ఆల్బెండజోల్ మాత్రాలను నులిపురుగులను నిర్మూలిద్దాం, పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుదామని ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి రెడ్డితెలిపారు.మండలంలోని1 నుంచి 19 సంవత్సరాల వయస్సు పిల్లలందరికీ సోమవారం సామూహిక మాత్రల పంపిణీ,ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలు అంగన్వాడి కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒక సంవత్సరం నుంచి రెండు సంవత్సరాల వయస్సు గల పిల్లలకు సగం టాబ్లెట్ రెండు సంవత్సరాల నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఒక టాబ్లెట్ వేస్తారనీ,ఈ మాత్రల వలన ఎటువంటి హానికరమైన దుష్ప్రభావాలు ఉండవని తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు గురికాకుండ తమ పిల్లలకు తప్పనిసరిగ మాత్రలు వేయించాలని ఆయనతెలిపారు. సమావేశంలో డాక్టర్ ప్రణీత, ఎంఈఓ సురేష్,హెల్త్ సూపర్వైజర్ శ్రీధర్,పి హెచ్ఎన్ సత్యమ్మ, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**గద్వాల నడిగడ్డ, జులై 10(జనంసాక్షి);** ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను జిల్లాలో వేగవంతం చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం గద్వాల పట్టణంలోని 30వ వార్డు, రాతి బురుజు ప్రాంతం, పోలింగ్ స్టేషన్ నెంబర్ 260లో బిఎల్వోలు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బూత్ స్థాయిలో ఫారాల పంపిణీ, స్వీకరణ, డేటా ఎంట్రీ పురోగతిని సమీక్షించారు. ఫారాలు పంపిణీ చేయడం మాత్రమే కాకుండా, పూర్తిగా పూరించిన దరఖాస్తులను తిరిగి సేకరించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఒక్కో ఫారం డేటా ఎంట్రీకి ఎక్కువ సమయం పడుతున్న నేపథ్యంలో అవసరమైన చోట అదనపు సిబ్బందిని వినియోగించి పెండింగ్ తగ్గించాలని ఆదేశించారు. ఇంటింటికీ వెళ్లి ప్రతి కుటుంబాన్ని సంప్రదించాలని, ఒక కుటుంబంలో ఒక సభ్యుడి మ్యాపింగ్ పూర్తయితే మిగిలిన అర్హులైన సభ్యులందరికీ మ్యాపింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంకా ఫారాలు సమర్పించని కుటుంబాలను గుర్తించి ప్రత్యేకంగా ఫాలోఅప్ చేయాలన్నారు. మరణించిన, ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేసి, నిబంధనల ప్రకారం ముందుకెళ్లాలన్నారు. బిఎల్ఓలు ఓటర్లతో మర్యాదగా వ్యవహరించి మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు అవసరమైన సహాయం అందించాలని సూచించారు. ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు,అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని అధికారులకు సూచించారు.

ఈ పర్యటనలో స్థానిక కౌన్సిలర్ చంద్రశేఖర్, గద్వాల తహసిల్దార్ హరికృష్ణ, ఉపతహసిల్దార్ వరప్రసాద్, ఎన్నికల డీటీ ఉదయ్ కిరణ్, ఆర్ఐ వెంకటేశ్వర్ రెడ్డి, సూపర్వైజర్ తిమ్మప్ప, బిఎల్ఓ శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## పయనీర్ ఆసుపత్రి ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం



**ఉర్కొండ, జూలై 10, (జనంసాక్షి);** పయనీర్ హాస్పిటల్ హైదరాబాద్ వారిచే నిర్వహించబడిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. శిబిరాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మంజుల శ్రీనివాసులు, ఎస్పై రమాదేవి, క్యాంప్ మేనేజర్ రవీందర్ రెడ్డి ప్రారంభించారు. క్యాంప్ మేనేజర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు ఉచితంగా అందించాలనే ఉద్దేశంతో వైద్య శిబిరాన్ని నిర్వహించామని తెలియజేశారు. శిబిరంలో అన్నిరకాల పరీక్షలు ప్రముఖ వైద్యులచే నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. రక్త పరీక్షలు, కంటి పరీక్షలు, క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు.

నిరు పేదల పాలిట ఉచిత మెగా వైద్య శిబిరం పయనీర్ దవఖాన ప్రశంశలు ఆదుకుంది. రేనోవా ఆస్పత్రి వారిచే క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు చేయడం జరిగింది. శ్రీ సాయి నేత్రాలయ వారిచే కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కంటి అద్దాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో ఉర్కొండ మండలం సమీప ప్రాంతాలకు చెందిన రోగులు 350 నుంచి 400 మంది వరకు పాల్గొనడం జరిగింది. ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి కార్యక్రమాల ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరం చేయడం సంతోషంగా ఉంది అని ఇలాంటి కార్యక్రమాలకు నా సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఎండి డాక్టర్ వంశీధర్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి డయాబెటిస్ నిపుణులు, దవాఖాన జనరల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డాక్టర్.మౌన్య, డాక్టర్ రంజిత్, శ్రీనివాస్, ప్రకాష్, ముత్యాల్,కుమార్, బాలకృష్ణ, కరుణాకర్ వైద్య సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## గైర్హాజరుపై రాజకీయ వర్గాల్లో చర్చ..!

**- కారణాలపై స్పష్టత కరువు**
**- ప్రజా సమస్యలపై చర్చించాల్సిన కీలక సమావేశానికి దూరమైన పలువురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు**



**గుమ్మడిదల, జూలై 10 (జనంసాక్షి):**
గుమ్మడిదల మున్సిపాలిటీ జనరల్ సమావేశం శుక్రవారం నిర్వహించగా, పలువురు బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్లు గైర్హాజరు కావడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్య, పారిశుధ్యం, రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ, పట్టణ అభివృద్ధి పనులు తదితర అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సిన సమావేశానికి పలువురు ప్రజాప్రతినిధులు హాజరుకాకపోవడం ఆసక్తికరంగా మారింది.

సమావేశంలో వివిధ వార్డులకు సంబంధించిన సమస్యలను సభ్యులు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, గైర్హాజరైన కౌన్సిలర్ల వార్డుల సమస్యలపై చర్చ జరిగే అవకాశం కోల్పోయిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రజల తరఫున తమ అభిప్రాయాలు వినిపించాల్సిన ప్రజాప్రతినిధులు సమావేశానికి దూరంగా ఉండడంపై స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

స్థానికంగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం, గైర్హాజరైన కొందరు కౌన్సిలర్లు తీర్థయాత్రలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు, ఈ గైర్హాజరు వెనుక మున్సిపల్ చైర్మన్‌తో సమన్వయ లోపం, పార్టీ అంతర్గత విభేదాలు లేదా ఇతర వ్యక్తిగత కారణాలు ఉన్నాయా అనే అంశంపై రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. అయితే ఈ అంశాలపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ధృవీకరణ వెలువడలేదు.

ప్రజా సమస్యలను పరిష్కరించే వేదికగా మున్సిపల్ జనరల్ సమావేశాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది. అలాంటి సమావేశాలకు ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరై తమ వార్డుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అయితే గైర్హాజరైన కౌన్సిలర్లు సమావేశానికి ఎందుకు హాజరుకాలేదనే విషయంపై కౌన్సిలర్లు గానీ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. దీంతో అసలు కారణాలపై రాజకీయ వర్గాల్లో పలు ఊహాగానాలు కొనసాగుతున్నాయి. సంబంధిత ప్రజాప్రతినిధులు స్పందించిన తర్వాతే గైర్హాజరుకు గల అసలు కారణాలపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

### ప్రీ-ప్రైమరీ ఆయాలకు
## నియామక ఉత్తర్వుల అందజేత



**మల్దకల్, జులై10 (జనంసాక్షి):**
మండలంలోని ఎంపీపీఎస్ మల్దకల్, ఎంపీపీఎస్ పాల్వాయి, ఎంపీపీఎస్ బిజ్వారం, ఎంపీపీఎస్ మద్దెలబండ పాఠశాలలకు శుక్రవారం ప్రీ-ప్రైమరీ ఆయాలుగా ఎంపికైన నిఖిత, సౌజన్య, మంజుల, రాజేశ్వరిలకు మండల విద్యాశాఖ అధికారి జి.సురేష్ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ జి.సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ విద్యను బలోపేతం చేయడంలో ఆయాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. చిన్నారుల పట్ల ప్రేమ, ఆప్యాయత, సహనం మరియు బాధ్యతతో సేవలందిస్తూ,వారికి సురక్షితమైన, పరిశుభ్రమైన, ఆనందకరమైన విద్యా వాతావరణాన్ని కల్పించాలని నూతనంగా ఎంపికైన ఆయాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో విజయ్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ వెంకటేష్,సీఆర్పీ పరమన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉదారత చాటిన మిత్రులు

**- క్లాస్‌మేట్స్ సహాకారం మరువలేనిది**
**- ఉపాధి కల్పించి మిత్రునికి చిరు సహాయం**



**కోహెడ, జూలై 10 (జనంసాక్షి):** తమతో పాటు చదువుకొన్న తోటి మిత్రునికి తోటి క్లాస్మేట్స్ దుగోడా మిషన్ ను అందించి ఉదారత చాటారు. తమ తోటి మిత్ర బృందం దుగోడా మిషన్ అందించిన 1991 - 92 లో పదవతరగతి వరకు చదువుకున్న మిత్రుడైన కూరేళ్ళ గ్రామానికి చెందిన వనపర్తి సత్యనారాయణ కష్టాలను చూసి మిత్రుడికి, మిత్రులందరు నూతన రేకుల షెడ్డు నిర్మించి అలాగే దుగోడా మిషన్‌ను అందజేసి చిరు సహాయం చేసిన మిత్రులు. దుగోడ మిషన్ ద్వారా పనిచేసుకొని తన కుటుంబాన్ని పోషించుకుంటానని అదేవిధంగా తనకు దుగోడ మిషన్ అందించిన మిత్రులందరికీ సత్యనారాయణ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో మిత్రులు ముంజ ప్రకాష్, దొండబోయిన కొమురెల్లి,పుత్తూరు శ్రీనివాస్, ప్రశాంత్, శంకర్, యాదగిరి,శ్రీనివాస్, సత్యం, రాజగోపాల్, ప్రతాప్ రెడ్డి, లింగం, ప్రభాకర్, నారాయణరావు అలాగే తదితర మిత్రులందరు పాల్గొన్నారు.

## రామాలయంలో ఆకట్టుకున్న భరతనాట్య ప్రదర్శన...



**పెద్ద శంకరంపేట, జూలై 10 (జనంసాక్షి):** పెద్ద శంకరంపేటలోని రామాలయంలో విద్యార్థులు చేసిన భరతనాట్య ప్రదర్శన అందరిని ఎంతగానో ఆకట్టుకుంది. శుక్రవారం పేటలోని రామాలయంలో సమ్మోహన నాట్యాలయం వారి గజ్జి(మువ్వ) పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. పెద్ద శంకరంపేట సమ్మోహన నాట్యాలయం నాట్య కళ అంకురార్పణ కోసం ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు.. రామాలయంలో భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు మురళి పంతులు కందుకూరి రవీందర్. దస్వంత్ అనిల్. మహంకాళి కృష్ణమూర్తి, సీతారామారావు, శేఖర్ పాల్గొన్నారు.

## భద్రత కోసమే.. నిబంధనలు

**- చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు**
**- ఎస్ఐ వెంకటేశ్వర్ గౌడ్**



**పెబ్బేరు జూలై 10 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనలు భద్రత కోసమే అని పెబ్బేరు వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. శుక్రవారం పెబ్బేరు పుర పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. టు వీలర్ వాహనాలు నెంబర్ ప్లేట్ లేకపోవడం, సరైన పత్రాలు నిబంధనలు పాటించకపోవడంతో 50 వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రధానంగా వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించకపోవడంతో ప్రమాదాలతో ప్రాణాలు కోల్పోతున్నారని నిర్లక్ష్యం వీడాలని కోరారు. భద్రత కోసమే నిబంధనలు విధిస్తామని హెచ్చరించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి తల్లిదండ్రులపై చర్యలు తప్పవని, మన కళ్ళ ముందు ఎన్నో సంఘటనలు చూస్తున్న పట్టించుకోకపోవడం విడ్డూరమని విమర్శించారు. ప్రతి వాహనదారుడు చట్టాన్ని గౌరవించి ప్రయాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెండో ఎస్సై దివ్య రెడ్డి, పోలీస్ సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహప్రవేశం ప్రారంభించిన ఎమ్మెల్యే



**ఉప్పునుంతల, (జనంసాక్షి):** ఉప్పునుంతల మండలం అయ్యవారిపల్లి గ్రామ తండాలో లబ్ధిదారుల ఆహ్వానం మేరకు నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని గృహప్రవేశాన్ని ప్రారంభించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను అందజేశారు.
ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కర్నె లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆవులోని బాయి చంద్రమౌళి, గ్రామ సర్పంచ్ జిల్లెల జగత్ రెడ్డి, కట్ట మైసమ్మ దేవస్థానం చైర్మన్ ఎడ్ల నరేష్ యాదవ్, పిరట్వాన్‌పల్లి సర్పంచ్ మురళి సుప్రియ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాల కూల్చివేత

**- ఆలస్యంగా గుర్తించిన ప్రభుత్వ అధికారులు**



**అయిజ, జులై 10 (జనంసాక్షి):** అయిజ పట్టణం అంబేద్కర్ విగ్రహం ఎదురుగా ప్రభుత్వ భూముల్లో చేపడుతున్న అక్రమ నిర్మాణాలను శుక్రవారం రెవెన్యూ మున్సిపల్ అధికారులు కూల్చివేయించారు. తహసీల్దార్ జ్యోతి,కమిషనర్ చంద్రశేఖర్ రావు,ఆదేశాల మేరకు రెవెన్యూ మున్సిపల్ సిబ్బంది మరియు పోలీస్ బందోబస్తుతో వాగులో ప్రభుత్వ భూముల్లో కొన్ని రోజులుగా చేపడుతున్న నిర్మాణాలను జేసీబీతో కూల్చివేయించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామన్నారు. అక్రమార్కులపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.
ఈ విషయంపై ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఇన్ని రోజులుగా ప్రభుత్వ భూమి అని, అధికారులకు తెలియకపోవడం విడ్డూరంగా ఉందని, ఉన్నఫళంగా మేల్కొని హడావిడి చేయడంతో, ప్రజలు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. ప్రభుత్వ భూములను కాపాడవలసిన అధికారులే నిమ్మకు నీరెత్తి నట్లు ఉంటే ఎలా, అధికారులు ప్రజాపక్షంలో ఉండి బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ప్రజలు కోరుతున్నారు.

## జనంసాక్షి ఎఫెక్ట్... బాధిత యువకుడికి గ్యాప్ సర్టిఫికెట్ జారీ

**- పత్రికకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థి**




**ఉప్పునుంతల, జూలై 10 (జనంసాక్షి):** గ్యాప్ సర్టిఫికెట్ కోసం పది రోజులుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉప్పునుంతల మండలం కంసాన్‌పల్లి గ్రామానికి చెందిన యువకుడి సమస్యపై జనం సాక్షిలో వార్త ప్రచురితమైన నేపథ్యంలో సంబంధిత అధికారులు స్పందించి శుక్రవారం గ్యాప్ సర్టిఫికెట్‌ను జారీచేశారు. గ్యాప్ సర్టిఫికెట్ లేక కాలేజీ ప్రవేశం ఆలస్యమవుతోందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేయగా, ఈ విషయాన్ని జనంసాక్షి ప్రచురించింది. అనంతరం అధికారులు సమస్యను పరిశీలించి పెండింగ్‌లో ఉన్న ప్రక్రియను పూర్తి చేసి సర్టిఫికెట్‌ను అందజేశారు. సమస్య పరిష్కారానికి స్పందించిన సంబంధిత అధికారులకు బాధిత యువకుడు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన సమస్యను వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కారానికి దోహదపడిన జనంసాక్షి పత్రిక యాజమాన్యానికి, విలేఖరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సర్వర్ డౌన్‌తో నిలిచిన భూభారతి సేవలు




**పెద్ద శంకరంపేట, జూలై 10 (జనంసాక్షి):** పెద్ద శంకరంపేట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో భూభారతి పోర్టల్ సర్వర్ 10 రోజులుగా సరిగా పనిచేయక పోవడంతో రిజిస్ట్రేషన్లు మ్యుటేషన్లు మరి ఇతర భూ సేవలు నిలిచిపోయాయి. దీంతో రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రిజిస్ట్రేషన్ కోసం వేరే ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తాము వారం రోజుల తరబడి వేచి చూడవలసిన పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూభారతి సాంకేతిక సేవలను వెంటనే పరిష్కరించి సేవను పునరుద్ధించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**ఉప్పునుంతల, (జనంసాక్షి):** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉప్పునుంతల మండలంలో విద్యాసంస్థల బంద్ విజయవంతంగా నిర్వహించినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు చింతల నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలోని 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకే పరిమితం చేసే ప్రతిపాదనను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని అన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించకూడదని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.
ప్రతి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌లు, విద్యుత్, ఇంటర్నెట్, తాగునీరు, వంట షెడ్లు, మరుగుదొడ్ల వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. హాస్టల్ విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, పెట్టెలు, దుప్పట్లు అందజేయాలని, విద్యార్థులకు ఉచిత బస్ పాస్‌లు, ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు,



సరిపడా పాఠ్యపుస్తకాలు అందించాలని కోరారు. విద్యాహక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి పేద విద్యార్థులకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మెటిక్ చార్జీలను పెంచాలని, విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అరవింద్, చింటూ, గణేష్, కిరణ్ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేటలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**- విద్యారంగ సమస్యల పరిష్కారానికి వామపక్ష విద్యార్థి సంఘాల డిమాండ్**



**పెద్ద శంకరంపేట, జూలై 10 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం శంకరంపేట పరిధిలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల వద్ద విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన నిర్వహించి, విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ పేట మండల నాయకులు బసవరాజ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు అధ్యాపకుల కొరత, మౌలిక వసతులు హాస్టల్లో సమస్యలు, స్కాలర్షిప్‌లు, ఫీజు రియంబర్స్మెంట్‌తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీనీ అరికట్టి అనుమతులు లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక విద్యా శాఖ మంత్రి నియమించి ప్రభుత్వ విద్యను బలాపేతం చేయాలని ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తరుణ్, నిఖిల్, వేణు ,సతీష్ ప్రశాంత్ పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ బంద్ విజయవంతం




**సదాశివపేట, జూలై10(జనంసాక్షి):** విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం సదాశివపేటలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది. ప్రైవేటు పాఠశాలల అధిక ఫీజులను నియంత్రించాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే నిర్ణయాన్ని విరమించుకోవాలని నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, ఎంఈవోలు, డీఈవోలు పోస్టులను వెంటనే భర్తీ చేసి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యార్థులు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ హరిచంద్ర ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్,నవీన్,రాజు,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**- ట్రాన్స్కో ఏఈ శ్యాంసుందర్**



**పెద్ద శంకరంపేట, జూలై 10 (జనంసాక్షి):** శనివారం 33 కెవి బూరుగుపల్లి ఫీడర్, పెద్ద శంకరంపేట ఫీడర్, 11 కెవి రేగోడు ఫీడర్ పరిధిలో లీడర్ షిఫ్టింగ్ పనులు, టౌన్ పరిధిలో సమ్మర్ యాక్షన్ టి అండ్ డి కార్యక్రమంలో భాగంగా దెబ్బతిన్న విద్యుత్ స్తంభాల మరమ్మత్తు, మార్పిడి పన్నులు చేపడుతున్నాయి అన్నారు. అందువల్ల నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్కో ఏయ్ శ్యాంసుందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్ చేసిన విద్యుత్ సరఫరా నిలిపివేత ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు విద్యుత్ సరఫరా తీసివేయడం జరుగుతుందన్నారు. కాబట్టి సంబంధిత గ్రామాలు బద్దారం, గొట్టుముక్కల, మల్కాపూర్ ,పెద్ద శంకరంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు, ప్రజలు సహకరించవలసిందిగా ఆయన తెలిపారు.

## రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొని వ్యక్తి మృతి



**చేర్యాల, జులై 10 (జనంసాక్షి):** సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రంలోని చుంచనకోట క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆకుల లక్ష్మయ్య అనే వ్యక్తిని లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన తలకు తీవ్ర గాయాలై స్పృహ తప్పి పడిపోయాడు ఎం అంబులెన్స్‌లో సిద్దిపేట జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చేర్యాల ఎస్సై గూడ అపూర్వ రెడ్డి తెలిపారు.

## BLOల పనిభారం తగ్గించేందుకు విద్యార్థుల సేవలు వినియోగించాలి

**- మున్సిపల్ చైర్మన్, ఎమ్మార్వో, కమిషనర్‌కు సామాజిక కార్యకర్త కరుణాకర్ దామెర విజ్ఞప్తి**



**గుమ్మడిదల, జూలై 10 (జనంసాక్షి):** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారులు (BLO\T) తీవ్ర పనిభారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, వారికి స్వచ్ఛంద సహాయకులుగా పదో తరగతి విద్యార్థులను వినియోగించాలని సామాజిక కార్యకర్త కరుణాకర్ దామెర మున్సిపల్ చైర్మన్, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్‌లకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం BLOలు ఓటరు నమోదు దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, RP డేటా ఎంట్రీ తదితర బాధ్యతలను ఒకేసారి నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఒక్కో వార్డులో వెయ్యి నుంచి పదిహేను వందల మంది వరకు ఓటర్లు ఉండటంతో పరిమిత సిబ్బందితో నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయడం కష్టంగా మారిందన్నారు. కొత్త ఓటరు నమోదు విధానంపై ప్రజల్లో అవగాహన లోపం కూడా పనిభారం పెరగడానికి కారణమవుతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులలో ఒక్కో దీూాకు ముగ్గురు చొప్పున స్వచ్ఛంద సహాయకులను నియమించాలని సూచించారు. దీంతో ఓటరు నమోదు ప్రక్రియ మరింత వేగవంతం కావడంతో పాటు దీూాలపై ఒత్తిడి తగ్గుతుందని, విద్యార్థులకు ప్రజాస్వామ్యం, ఓటు హక్కు, ఎన్నికల నిర్వహణపై ప్రత్యక్ష అవగాహన పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. రెండో శనివారం, ఆదివారం వరుసగా రెండు రోజుల సెలవులు ఉన్నందున, విద్యార్థుల సేవలను స్వచ్ఛందంగా వినియోగించుకునేలా అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలని కరుణాకర్ దామెర కోరారు.

## మై భారత్ వాలంటీర్ల నమోదుకు దరఖాస్తులు ఆహ్వానం

**- జూలై 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల అవకాశం**

**- ఉమ్మడి జిల్లా యువజన అధికారి ఎం. రంజిత్ రెడ్డి**

**సంగారెడ్డి బ్యూరో, జూలై 10(జనంసాక్షి):** కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మై భారత్ (మేరా యువ భారత్) కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లాలో వాలంటీర్ల నమోదుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా యువజన అధికారి ఎం. రంజిత్ రెడ్డి తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన యువత ఈ నెల 20వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన వాలంటీర్లు ఆరోగ్యం, అక్షరాస్యత, పారిశుధ్యం, లింగ సమానత్వం, పర్యావరణ పరిరక్షణ వంటి సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల ప్రచారంలో భాగస్వాములు కానున్నారు. అలాగే అత్యవసర పరిస్థితులు, విపత్తులు మరియు వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలులో స్థానిక పరిపాలనకు సహకరించాల్సి ఉంటుంది. దరఖాస్తుదారులు కనీసం పదో తరగతి ఉత్తీర్ణులై, 01-04-2025 నాటికి 18 నుంచి 29 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి. ఎంపికైన వారికి రెండు సంవత్సరాల పాటు నెలకు రూ.5,000 గౌరవ వేతనం చెల్లిస్తారు. ప్రస్తుతం రెగ్యులర్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు కాదని స్పష్టం చేశారు. ఇది ఉద్యోగ నియామకం కాదని, వాలంటీర్ సేవల ద్వారా ప్రభుత్వం లేదా మై భారత్ సంస్థలో శాశ్వత ఉద్యోగంపై ఎలాంటి హక్కు కల్పించబడదని తెలిపారు.

సంగారెడ్డి జిల్లాలో వాలంటీర్ల ఎంపిక కోసం 12 బ్లాక్‌లను గుర్తించారు. ఆసక్తి గల అభ్యర్థులు జూలై 20, 2026లోగా మై భారత్ పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు సిద్దిపేటలోని జిల్లా యువజన అధికారి కార్యాలయాన్ని లేదా 9650889829 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## అనుమతులు లేకుండానే బంధం వాగుపై బ్రిడ్జి నిర్మాణం

**- ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం**

**- జిల్లా అధికారుల ఆదేశాలు అమలు కాలేదని ఆరోపణలు**

**కొండాపూర్, జులై 10 (జనంసాక్షి):** మండల పరిధిలోని మన్సన్‌పల్లి గ్రామంలోని బంధం వాగుపై సంబంధిత శాఖల అనుమతులు లేకుండానే బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇరిగేషన్ అధికారులు స్పందించడం లేదని వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తుల కథనం ప్రకారం, మహితాబ్‌ఖాన్‌గూడం నుంచి మన్సన్‌పల్లి మీదుగా మహాలింగాపురం వరకు ప్రవహించి అనంతరం మూసీ నదిలో కలిసే బంధం వాగు సుమారు మూడు కిలోమీటర్ల పొడవు గల ప్రధాన వాగు. ఈ వాగుపై నిబంధనలకు విరుద్ధంగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టారని వారు ఆరోపిస్తున్నారు. భూ యజమానులతో ఇరిగేషన్ అధికారులు కుమ్మక్కయ్యారని గ్రామస్తులు ఆరోపిస్తూ, నిర్మాణ పనులకు ఇరిగేషన్ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేవని పేర్కొంటున్నారు. అయినప్పటికీ పనులు యథావిధిగా కొనసాగడం పలు అనుమానాలకు తావిస్తోందని వారు అంటున్నారు. ఈ అంశంపై జిల్లా అధికారులు గతంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు కనిపించడం లేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. అక్రమ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అయితే, గ్రామస్తులు చేసిన ఈ ఆరోపణలపై ఇరిగేషన్ శాఖ అధికారులు లేదా సంబంధిత నిర్మాణ నిర్వాహకుల స్పందన ఇంకా తెలియాల్సి ఉంది. అధికార యంత్రాంగం సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను తెలియజేయాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

## శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయ ఎండోమెంట్ భూములను పరిరక్షించండి

**వీపనగండ్ల, జులై 11(జనంసాక్షి):** శుక్రవారం ప్రగతి భవన్‌లో నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంలో అన్ని పార్టీ నాయకులను కుల సంఘాలను యువతను కలుపుకొని డాక్టర్ చిన్నారెడ్డిని కలిసి, వీపనగండ్ల మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయానికి చెందిన 30 ఎకరాల ఎండోమెంట్ భూములను పరిరంక్షిచాలని ఎత్తం కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్బంగా వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీపనగండ్ల గ్రామ ప్రజల సమక్షంలో పారదర్శకంగా వేలంపాట నిర్వహించి, భూములను పేదలకు సాగు కోసం కేటాయించి, వారి ద్వారా వచ్చే కౌలు ఆదాయాన్ని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయ అభివృద్ధికి పూజారి జీవనోపాధి కోసం వినియోగించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులను కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్నను కలిసి ఎండోమెంట్ భూముల సమస్య, దేవాలయ పూజారి సమస్యలను వివరించి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. గ్రామంలోని ఎండోమెంట్ భూముల పరిరక్షణ, పూజారి సమస్య పరిష్కారం,



దేవాలయ అభివృద్ధి, గ్రామ అభ్యున్నతి కోసం గ్రామ ప్రజలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, యువత అందరూ ఐక్యంగా ముందుకు రావాలని కోరుతున్నాము. యాదవ సంఘం నాయకులు ముంత మల్లయ్య యాదవ్, బండారి విష్ణు, ఆంజనేయులు, ముత్యాలు, చెన్నకృష్ణ, గడ్డల రాముడు,తదితరులు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

# ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి..

**- సర్పంచులు, కార్యదర్శులు శిక్షణ...**

**- ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి..**




**నారాయణఖేడ్, జులై 10 (జనంసాక్షి):** నారాయణఖేడ్ నియోజకవర్గంలో ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తానని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ మండలం జూకల్ శివారులోని కన్వెన్షన్ ఆల్ నిర్వహించిన గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. గ్రామాల్లో ఎదురవుతున్న ప్రాథమిక సమస్యలను గుర్తించి, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాత్ర అత్యంత కీలకమన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో ఎక్కడ నీటి ఎద్దడి రాకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని, వీధి దీపాల నిర్వహణ, విద్యుత్ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధ్య నివారణ వంటి మౌలిక వసతుల కల్పన కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిదెందుకు ప్రభుత్వం అన్నివిధాలుగా నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. అధికారులందరూ సామాన్యంతో పనిచేసే నిధుల వినియోగంలో పారదర్శకత్వం గా పాటించాలన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి నా వంతు పూర్తి సహకారం మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఓ మల్లారెడ్డి, జెడ్ పి సిఈఓ జానకి రెడ్డి, డీ ఎల్ పీ ఓ సుధాకర్ రెడ్డి, ఎంపీడీవోలు శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, మహేష్ కుమార్, ఆండాలమ్మ, దయాకర్ రావు, సంగ్రామ్, హరినందరావ్, ఎంపీవోలు నారాయణ, మహమ్మద్ హుస్సేన్, ఇందిరమ్మ, కృష్ణ కుమారి, బ్రహ్మం, లక్ష్మయ్య, సురేష్ కుమార్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులుగా అడెం మల్లేశం






**సంగారెడ్డి, జూలై 10(జనంసాక్షి):** టియుడబ్ల్యూజే(ఐజేయు) సంగారెడ్డి జిల్లా శాఖ ఉపాధ్యక్షులుగా అడెం మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు సంగారెడ్డిలోని టీఎన్జీవో భవన్‌లో నిర్వహించిన జిల్లా మహాసభకు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రామనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైసల్ అహ్మద్ ముఖ్య అతిథులుగా మహాసభలో పాల్గొన్నారు. మహాసభ అనంతరం ఎన్నికల అధికారి సిద్ధన్న అధ్యక్షతన జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులుగా అడెం మల్లేశంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైసల్ అహ్మద్, జిల్లా అధ్యక్షులు బండారి యాదగిరికి, సదాశివపేట తాలూకా అధ్యక్షులు హాజీకి కృతజ్ఞతలు తెలియజేశారు. సంగం బలోపేతానికి, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం సంఘం నాయకులతో కలిసి ముందుకెళ్తామని మల్లేశం తెలిపారు.

# విద్యా సమస్యల పరిష్కారాన్ని కోరుతూ పాఠశాలల బంద్ విజయవంతం




**తూప్రాన్, జూలై 10(జనంసాక్షి):** రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా నేడు బంద్ కార్యక్రమన్ని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తూప్రాన్ లోని ప్రవేట్ కళాశాలలతో స్కూల్స్‌తో పాటు ప్రభుత్వ కళాశాల ప్రభుత్వ స్కూల్స్ బంద్ విజయవంతంగా జరిగిందని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకు కుదించాలనే ఆలోచనలను ప్రభుత్వం మానుకోవాలని, విద్యా శాఖకు మంత్రిని కేటాయించాలని మధ్యాహ్న భోజనానికి నిధులు పెంచి, అక్షయపాత్ర, ఇస్కాన్ సంస్థలకు కాకుండా మహిళా సంఘాల కు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డిఈఓ, లెక్చరల్ పోస్టులను భర్తీ చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మేస్ కాస్మోటిక్ చార్జీలను పెంచి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ 250 కోట్ల రూపాయలు విడుదల చేయాలని, రాష్ట్రంలో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కార్పొరేట్ విద్యాసంస్థలను నియంత్రించాలని, బడ్జెట్ పాఠశాలకు ప్రభుత్వం సహకరించాలని ప్రవేట్ పాఠశాలలను కేటగిరీలుగా విభజించి ఫీజులను నిర్ణయించాలన, రాష్ట్రంలో గత ఆరు సంవత్సరాలు నుండి స్కాలర్షిప్ ,ఫీజు రియంబర్స్మెంట్ సుమారు 10,500 కోట్ల కు పైగా నిధులు పెండింగ్లో ఉన్నాయని ఈ నిధులు విడుదల చేయకపోవడం వలన లక్షలాదిమంది ప్రవేట్, డిగ్రీ, పీజీ ఇంజనీరింగ్ ఇతర ప్రొఫెషన్ కోర్సులలో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జీతాలు చెల్లించలేని పరిస్థితులలో విద్యాసంస్థల యాజమాన్యాలు ఉన్నాయని వాటిని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 7, 8, 9 తీసుకొని వచ్చి ఉపకార వేతనాల పథకాన్ని ఎత్తివేయాలని కుట్రలు చేస్తోందన్ని విద్యార్థులకు ఉచిత బస్సు పాస్ సౌకర్యాలను కల్పించాలని తూప్రాన్ లో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతిపత్రాన్ని తూప్రాన్ ఆర్టీవోకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఏ. మహేందర్ రెడ్డి. ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు కార్తీక్,డివిజన్ నాయకులు ప్రశాంత్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# నాటిన చెట్లను కొట్టడం ఎందుకు?



**పుల్కల్, జూలై 10 (జనంసాక్షి):** మండల పరిధిలోని ఇసోజిపేట గొంగులూరు మధ్యన ప్రధాన రహదారి పక్కన ఉన్న చెట్లను ధ్వంసం చేశారు.ముందు చూపు లేకుండా విద్యుత్ వైర్ల కింద మొక్కలను నాటడం ఎందుకు.., ఆ తర్వాత అడ్డుగా వస్తున్నాయని భావించి చెట్లను ధ్వంసం చేయడం ఎందుకని పలువురు ప్రశ్నిస్తున్నారు.పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కోట్లాది రూపాయలు వెచ్చించి మొక్కలు నాటుతున్నాయి.అయితే కొన్ని ప్రాంతాల్లో నాటిన మొక్కలను ధ్వంసం చేయడం, చెట్లను కొట్టివేయడం ఆందోళన కలిగిస్తోంది. ఒకవైపు పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేస్తుండగా, మరోవైపు నాటిన చెట్లను నరికివేయడం పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, వాటిని ధ్వంసం చేసే వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# కెసిఆర్ మళ్ళీ సీఎం కావాలని తెలంగాణ భవన్ కుపాదయాత్ర




**నారాయణపేట జూలై 10(జనంసాక్షి):** కేసిఆర్ వీరాభిమాని వీరాభిమాని వాహిద్ మళ్ళీ కేసీఆర్ సిఎం కావాలని శుక్రవారం తెలంగాణ భవన్‌కు పాదయాత్రను చేపట్టారు. నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త వహీద్ కోరుతూ తెలంగాణ భవన్ వరకు పాదయాత్ర చేపట్టగా మాజీ జెడ్పిటిసి అంజలి రాములు టిఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు చెన్నారెడ్డి సుదర్శన్ రెడ్డిలు జండా ఊపి యాత్రను ప్రారంభించారు. వీరాభిమాని వాహిద్ చేపట్టిన పాదయాత్రకు ఆయా గ్రామాల్లో పార్టీ శ్రేణులు బ్రహ్మరథం పట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదులోని తెలంగాణ భవన్ వరకు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త వాహిద్ పాదయాత్ర చేపట్టడం మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి ఆశీస్సులతో ఈ యాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రం ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా ఉండేవని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలతో పాటు రైతులు రోడ్లపైకి వచ్చి తమ నిరసన కార్యక్రమాలు చేపడుతూ సంక్షేమ పథకాలతో పాటు రైతుల పంట పొలాలకు కనీస మద్దతు ధర ఇవ్వడంలో కూడా విఫలమైందని వారు పేర్కొన్నారు.రైతుల రుణమాఫీని అరకొరగా చేపట్టడంతో రైతులు నిరాశలోఉన్నారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రి ఉన్న హయాంలో ఆయన చేపట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందే అని గుర్తు చేశారు.రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారం లోకి వచ్చి కెసిఆర్ ని ముఖ్యమంత్రి కావాలని టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త వహీద్ పాదయాత్ర చేపట్టడం ఎంతో సంతోషం గా ఉందన్నారు.ఈ కార్యక్ర మంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ వెంకటప్ప రాఘవేందర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫాం సాగుకు రైతులు ముందుకు రావాలి

**- ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్**



**నంగునూరు, జులై10, (జనంసాక్షి):** ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు పెద్ద ఎత్తున ముందుకు రావాలని ఏఎంసి వైస్ చైర్మన్ సదుల పవన్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో నంగునూరు మండలం మగ్గంపూర్ గ్రామంలో మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతు శేరి సురేందర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ మొక్కలను నాటి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) వైస్ చైర్మన్ సాధుల పవన్ కుమార్, మండల వ్యవసాయ అధికారి గీత పాల్గొని ఆయిల్ పామ్ మొక్కలను నాటారు. అనంతరం రైతులతో మాట్లాడిన వారు, ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా మంచి ఆదాయాన్ని అందించే వాణిజ్య పంట అని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, సబ్సిడీలు, సాంకేతిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని రైతులు అధిక సంఖ్యలో ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని సూచించారు. అలాగే పంట నిర్వహణ, నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం, మొక్కల సంరక్షణ వంటి అంశాలపై రైతులకు వ్యవసాయ అధికారులు పలు సూచనలు చేశారు. ఆధునిక సాగు విధానాలను అనుసరిస్తే అధిక దిగుబడులతో పాటు మెరుగైన ఆదాయం పొందవచ్చని వివరించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాకాల శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్ ఎండి ఇమ్రాన్ , ఏఈ ఓస్ పవన్, శ్రీకాంత్ రెడ్డి, బాపురాజు, చైతన్య, ప్రవళిక, మౌనిక, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ నితీష్, వాసవి యాదమల్లు, బండారు ప్రసాద్ రెడ్డి,అచ్చిన మల్లయ్య, అల్లిబిల్లి నర్సింగరావు,ఎండి ఎస్ దాని, పాలారపు తిరుపతిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ పరమేశ్వర్ రెడ్డి, ఆంజనేయులు, శంకరయ్య, రైతులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతు సోదరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి




**తూప్రాన్, జులై 10(జనంసాక్షి):** ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి పట్టణ ప్రజలు కృషి చేయాలని తూప్రాన్ మున్సిపల్ చైర్‌పర్సన్ బొంది.రజిని రవీందర్ గౌడ్ తెలిపారు .తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. చెత్తను నాలుగు రకాల చెత్త డబ్బాల లో వేయాలని చెత్తను చెత్త డబ్బు లో వేయడానికి సిబ్బంది ఇంటింటికి వచ్చే అవగాహన కల్పిస్తారని అన్నారు . మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో 1వ వార్డులో ఎస్ డబ్ల్యూ ఎం-2026 రూల్స్ పట్ల చెత్తను 4రకాల చెత్తడబ్బాలలో వేరు చేయుట గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి చెత్త డబ్బాలు పంపిణీ చేసి మున్సిపల్ చెత్త సేకరణ వాహనానికి అందించాలని కోరారు . 2026 రూల్స్ పాటించడంలో తూప్రాన్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీ గా తీర్చిదిద్దేలా ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కోరారు . మన ఇల్లు, మన వార్డు, మన మున్సిపాలిటీ చెత్త మరియు ప్లాస్టిక్ రహిత ప్రదేశం గా అభివృద్ధి చేయుటకు పట్టణ ప్రజలు అందరూ కర్తవ్యంగా బాధ్యత తీసుకొని మున్సిపల్ సిబ్బంది కి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ మండల కార్యవర్గ సమావేశం



**చిన్న శంకరంపేట, జూలై 10(జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ చిన్న మండలంలో మండల అధ్యక్షులు పోగుల రాజు ఆధ్వ ర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వ హించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో SIR స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ గురించి, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై ఈరోజు చర్చించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు వల్దాస్ మల్లేష్ గౌడ్ రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో SC మోర్చ జిల్లా అధ్యక్షుడు బాలరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగాధర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు రొండ్ల.నరేందర్ రెడ్డి, నైన బోయిన దశరథం, మండల నాయకులు జిల్లా నాయకులు జనగామ మల్లారెడ్డి, మూర్తి శంకర్, మండల్ నాయకులు కర్రోళ్ల స్వామి తాళ్ల శివ శంకర్, చాకలి మహేందర్, పెద్దోళ్ల రమేష్, ఆకుల రాజు, ప్రసాద్, బిక్కియనాయక్, బీజేవైఎం నాయకులు మధు, రాంప్రసాద్, గోపాల్, శివ, సతీష్, నర్సింలు, నాగరాజు తదితరులు పాల్గొనడం జరిగింది పాల్గొనడం జరిగింది.

# రాయికోడులో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభం



**రాయికోడు, జూలై 10, (జనంసాక్షి):** మండల కేంద్రమైన రైకోడ్ లోని శుక్రవారం రాయికోడ్ వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పటేల్‌లు మంత్రి దామోదర్ ఆదేశాల మేరకు పలువురు లబ్ధిదారులకు సంబంధించిన ఇందిరమ్మ నూతన గృహాలను రిబెన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగమేశ్వర్ పాటిల్, దుర్గేష్, సుభాష్, సునీల్, సంగన్న, పలువురు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



**కొల్చారం, జూలై 10(జనంసాక్షి):** కొల్చారం మండలంలోని చిన్నగనాపూర్ గ్రామంలో ఎరుకల నాగమణి కి రూ .16500, మసిడి ఈశ్వర్ కు రూ.36,000, బి మానెయ్యకు రూ.35,000 సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను నర్సాపూర్ ఎమ్మెల్యే సహకారంతో టిఆర్ఎస్ నాయకులు పంపించేశారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

# చేర్యాల మున్సిపాలిటీలో ఫ్రైడే “డ్రైడే”



**చేర్యాల, జులై 10(జనంసాక్షి):** చేర్యాల పట్టణంలోని చేర్యాల పట్టణంలోని 6,7,12వ వార్డుల్లో “డ్రై డే -ఫ్రై డే” కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు మున్సిపల్ చైర్ పర్సన్ ముస్త్యాల అరుణ, 7వ వార్డు కౌన్సిలర్ పోతుగంటి ప్రసాద్ గౌడ్, 12వ వార్డు కౌన్సిలర్ ఎండి షరీఫా బేగం ఖాజా పాల్గొని శుక్రవారం కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఇంటి పరిసరాలలో నీరు నిలవకుండా పాత టైర్లు, కొబ్బరి బోండాలు, పాత కూలర్లు దోమలు పెరగకుండా ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ లు, అంగన్వాడి టీచర్, ఆశ వర్కర్, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

**- టీ జంక్షన్ వద్ద ముమ్మర తనిఖీలు**
**- ఏ ఎస్సై సుధాకర్**



**కొల్చారం, జూలై 10(జనంసాక్షి):** మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏ ఎస్సై సుధాకర్ హెచ్చరించారు. శుక్రవారం ఏడుపాయల వన దుర్గమాత దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పోతంశెట్టి పల్లి చౌరస్తా టీ జంక్షన్ వద్ద ఏఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు. సందర్భంగా ఏఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఏడుపాయల్లో వన దుర్గ మాత దర్శనానికి రద్దీగా ఉండే నేపథ్యంలో ముమ్మర తనిఖీలు చేపడుతున్నామన్నారు. అంతేకాక మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరగకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహిస్తున్నామని అన్నారు. తనిఖీలో హెడ్, పోలీస్ సిబ్బంది అశోక్, మల్లేష్, ఆంజనేయులు ఉన్నారు.

# సర్ ప్రక్రియలో ఓటు గల్లంతు కాకుండా జాగ్రత్తగా తీసుకోవాలి

**- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె. అశోక్**



**చేర్యాల, జులై 10 (జనంసాక్షి):** ప్రతీఒక్కరూ సర్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని, ఓటు గల్లంతు కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ సూచించారు. శుక్రవారం ఆకునూరు గ్రామంలో తమ ఎన్యుమరేషన్ ఫారాలను బీఎల్ ఓలకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా ప్రతి ఓటరు తమ వివరాలను ధృవీకరించుకోవాలని, ఏమైనా తప్పులు ఉంటే సరి చేసుకోవాలని, బీఎల్ఓ లు గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తిస్థాయిలో అందజేసి వివరాలు సేకరించి త్వరితగతిన ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఈ సర్ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా ఓటుహక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు సర్ ప్రక్రియలో సరి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సూర సంపత్, అనుముల రాజశేఖర్ రెడ్డి, బీఎల్ఓ లు మంతపురి లక్ష్మణ్, ఉళ్లేంగల ప్రణీత, అనుముల విజయ పాల్గొన్నారు.

# ప్రైవేట్‌కి.. ధీటుగా ప్రభుత్వ పాఠశాల




**నిజాంపేట, జూలై 10 (జనంసాక్షి):** ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య కొనసాగుతుందని, మండల విద్యాధికారి శ్రీనివాస్, సర్పంచ్ ప్రవీణ్, ప్రధానోపాధ్యాయులు పరశురాములు అన్నారు. నిజాంపేట మండలం రాంపూర్‌లో శుక్రవారం ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య తో పాటు పౌష్టిక ఆహారం లభిస్తుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాఠశాల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలన్నారు.

# జన జాగరణ యాత్ర పోస్టల్ విడుదల




**చిన్నశంకరంపేట, జులై 10(జనంసాక్షి):** ఈనెల 21న మెదక్లో జరిగే బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరణ చేసినట్లు సిపిఎస్ఇయు జిల్లా అధ్యక్షులు మైలారం చంద్రం తెలిపారు. శుక్రవారం మోడల్ స్కూల్లో మాట్లాడుతూ, మేనిఫెస్టో పెట్టిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను పునర్ధించి 2.70 లక్షల కుటుంబాలలో సంతోషం నింపాలని ఆయన కోరారు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పాత పెన్షన్ అమల్లో ఉందని తెలంగాణలో కూడా రద్దు చేస్తామని చెప్పిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగుల కోరికలను సత్వరమే నెరవేర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ టి.లింగమయ్య, అశోక్, వేణు, విజయ్, రామేశ్వరి, మంజుల, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి



**పుల్కల్, జులై 10 (జనంసాక్షి):** సర్ ప్రక్రియ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తాహసిల్దార్ కృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గొంగులూరు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.ఓటర్లకు ప్రతి ఒక్కరికి సర్ పారాలు అందేలా చూడాలన్నారు. ఓటర్లతో బిఎల్వోలు సమన్వయంతో మాట్లాడాలన్నారు. వారికి అర్థమయ్యే పద్ధతిలో బిఎల్వోలు సమాధానం చెప్పాలని తహసిల్దార్ సూచనలు చేశారు.

# బెజ్జంకి మండలంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగెం మధు**

**బెజ్జంకి,జూలై 10,(జనంసాక్షి):**
మండలంలో అన్ని గ్రామాలలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన విద్యాసంస్థల బంద్ శుక్రవారం విజయవంతమైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంగెం మాధు తెలిపారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంగెం మాధు,ఎస్ఎఫ్ఐ నాయకుడు బొమ్మిడి సాయికృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని,ఖాళీగా ఉన్న టీచర్,ఎంఈవో,డీఈవో పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.
అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని, మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలని, ప్రభుత్వ పాఠశాలల మూసివేత నిర్ణయాలను విరమించుకోవాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ తరఫున హెచ్చరిస్తున్నామని అన్నారు.

# బ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన..

- రూ.50 లక్షల నిధులు ప్రకటించిన మైనంపల్లి హనుమంతరావు

**మెదక్ టౌన్, జూలై 10 (జనంసాక్షి):** మెదక్ పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శుక్రవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో బ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ప్రభుత్వం తరపున రూ.50 లక్షల నిధులను రెండు దఫాలుగా కేటాయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ భవనం ద్వారా బ్రాహ్మణ సంఘం మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు శాలక రాజేశ్వర శర్మ, నాయకులు వైద్య శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ, బ్రాహ్మణ భవనం నిర్మాణానికి మైనంపల్లి హనుమంతరావు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కమ్యూనిటీ హాల్‌లో నిత్య అన్నదాన కార్యక్రమాలు, వేసవిలో చలివేంద్రాలు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు జిల్లాలోని నిరుపేదలకు ఉచితంగా వివాహాలు నిర్వహించే అవకాశాన్ని కల్పిస్తామని తెలిపారు.



మెదక్ మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్ మాట్లాడుతూ, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైద్య ప్రభాకర్ శర్మ, కాశీనాథ్ రావు శర్మ, హరిప్రసాద్ శర్మ, దేశాయ్‌పేట్ లింగమూర్తి, టి.జె.శ్రీనివాస్, కామేశ్వరరావు, కృష్ణమూర్తి, శ్రీనివాస్, పల్లంరాజు కళ్యాణ్, మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్లు రాజవ్వ, నర్సింలు, లలిత, గంట సంపత్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గంగాధర్, నాయకులు మేడి మధుసూదన్ రావు, బొజ్జ పవన్, ఉప్పల రాజేష్, దయాసాగర్ పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవానికి సర్వం సిద్ధం

- జిల్లాలో 1.81 లక్షల మంది పిల్లలకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ
- జూలై 13న ఎన్‌డీడీ, 20న మాప్-అప్ కార్యక్రమం: డీఎంహెచ్‌వో డా.గణేశ్వర్

**మెదక్ బ్యూరో, జూలై 10 (జనంసాక్షి):** జూలై 13న నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం (నేషనల్ డీ-వార్మింగ్ డే) కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. గణేశ్వర్ తెలిపారు. జిల్లాలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల 1,81,425 మంది పిల్లలను గుర్తించగా, వారికి పంపిణీ చేసేందుకు 2,36,400 అల్బెండజోల్ మాత్రలను సిద్ధంగా ఉంచి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, అనాథాశ్రమాలు, చైల్డ్ కేర్ హోమ్స్, మైగ్రెంట్, స్ట్రీట్ చిల్డ్రన్ హోమ్స్ తదితర సంస్థల్లోని పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమ నిర్వహణపై ఇప్పటికే వైద్య సిబ్బందికి శిక్షణ పూర్తిచేయగా, పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.




అల్బెండజోల్ మాత్ర కడుపులోని నులిపురుగులను నిర్మూలించి పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందని, ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని స్పష్టం చేశారు. జూలై 13న మాత్రలు తీసుకోలేని పిల్లలకు జూలై 20న మాప్-అప్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. చేతుల పరిశుభ్రత, శుభ్రమైన నీటి వినియోగం, పండ్లు, కూరగాయలను శుభ్రంగా కడిగి తినడం, మరుగుదొడ్ల వినియోగం, పాదరక్షలు ధరించడం వంటి అలవాట్లతో నులిపురుగుల సమస్యను నివారించవచ్చని సూచించారు. కార్యక్రమ విజయవంతానికి తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, మీడియా, సంబంధిత శాఖల అధికారులు సహకరించాలని డా. గణేశ్వర్ కోరారు.

# అక్రమ మట్టి రవాణాపై పోలీసుల కొరడా

- రెండు ట్రాక్టర్లు,జేసీబి సీజ్..డ్రైవర్లు, యజమానులపై కేసులు
- అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్ఐ కురుమూర్తి



**కల్వకుర్తి,జూలై10,(జనంసాక్షి):**నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలంలోని పంజాగుల గ్రామ పరిధిలోని కేఎల్ఐ కాలువ నుంచి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని తవ్వి తరలిస్తున్నరెండు ట్రాక్టర్లు,ఒక జేసీబీని పోలీసులు శుక్రవారం పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.అక్రమ మట్టి రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం డ్రైవర్లు,వాహన యజమానులపై కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ కురుమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టి,ఇసుక లేదా, ఇతర ఖనిజాలను తవ్వడం,రవాణా చేయడం చట్టవిరుద్ధమని స్పష్టం ఎస్సై కురుమూర్తి చేశారు.అక్రమ తవ్వకాలు, రవాణాకు పాల్పడే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని,చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటువంటి అక్రమాలపై ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కల్వకుర్తి ఎస్ఐ కురుమూర్తికోరారు.

# సర్ పై ప్రజలకు అవగాహన కల్పించిన మాజీ సర్పంచ్ అంజి నాయక్



**వెల్దండ, జూలై 10 (జనంసాక్షి):** మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన సమగ్ర ఓటర్ సవరణ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంజి నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు.ప్రతి కుటుంబం తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని,అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు నిర్వహిస్తున్న సర్వేలు, నమోదు ప్రక్రియల్లో ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సేవలు,సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, గ్రామంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేటీఆర్, హరీష్‌లను కలిసిన బిఆర్ఎస్ అధ్యక్షులు




**రాయికోడు, జూలై10, (జనంసాక్షి):** రాష్ట్ర బిఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షులు మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావులను మండల బిఆర్ఎస్ అధ్యక్షులు చేవెళ్ల విఠల్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శుక్రవారం హైదరాబాదులోని ఇద్దరు మాజీ మంత్రుల నివాసాలలో ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రులను కలిశారు. ఈ సందర్భంగా వారు రాయికోడు మండలంలో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని సూచించారు. అనంతరం విఠల్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కే శంకర్, పలువురు నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారం మండలంలో కోతుల బెడద....

- అంగన్వాడి టీచర్ మృతి నేపథ్యంలో ప్రజల్లో ఆందోళన...

**కొల్చారం, జూలై 10(జనంసాక్షి):**



కోతుల నివారణకు శాశ్వత సీరియల్ అధికారులు ఎందుకు తీసుకోవడం లేదు..? కోతుల బెడద రోజురోజుకు తీవ్ర రూపం దాల్చుతోంది. కోతులు దాడి చేయడంతో అప్పాజీపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్ ఆరుగొండ పద్మ మృతి నేపథ్యంలో స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. గ్రామస్తుల కథనం ప్రకారం, కోతుల బెడదపై ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, గ్రామ పంచాయతీకి ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతులు ఇండ్ల పైకి ఎక్కి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడం, రోడ్డుపై వెళ్తున్న వారిపై దాడి చేయడం వంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. పిల్లలు ,మహిళలు, ముగ్గులు బయటకు రావడానికి భయపడే పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు అంటున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి..? కోతుల నివారణకు శాశ్వత చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు..? అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. కోతుల సమస్యను అత్యవసరంగా పరిష్కరించి, ప్రజల భద్రత కోసం తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వం, అటవీశాఖ, జిల్లా అధికారులు సంబంధిత ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు.

# దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**వెల్దండ, జూలై 10 (జనంసాక్షి):** వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన మెరుగు హరికృష్ణ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై యుగంధర్ రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం సాయంత్రం అదే గ్రామానికి చెందిన మెరుగు జంగయ్య తన పెదనాన్న కొడుకు అయిన మెరుగు వెంకటేష్ యొక్క దినాలలో పాల్గొన్న సందర్భంగా అతని తమ్ముడు ప్రభాకర్ మరియు కూతుర్లను బూతు మాటలు తిట్టి, జంగయ్య పై దాడి చేసినందు వల్ల హరికృష్ణపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.

# 1 నుండి 19 ఏళ్ల లోపు పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వేయించాలి

**తెలకపల్లి జూలై 10,(జనంసాక్షి):**



జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 13న ఏడాది నుండి 19 ఏళ్ల పిల్లలు అందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి, తెల్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సురేష్ బాబు పిలుపునిచ్చారు. ఆనందకరమైన బాల్యం కోసం ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించాలని, పరిశుభ్రమైన నీరు త్రాగడం, గోళ్లు కత్తిరించికోవడం, ఎల్లప్పుడూ చేతులు శుభ్రంగా కడుక్కోవడం, బహిరంగ మలవిసర్జనకు దూరంగా ఉండడం, పాదరక్షలు ధరించడం, తినే ఆహార పదార్థాలపై మూతలు పెట్టుకోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం చేయాలని తెలిపారు. పిల్లలు పోషకాహార లోపం, రక్తహీనతల వల్ల అలసటగా ఉండడం, శారీరక, మానసిక అభివృద్ధిలో మందకొడిగా ఉంటారని, నులిపురుగుల బారిన పడకుండా పిల్లలు పడకుండా ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ సీజ్



**క్రిష్ణ, జూలై 10 (జనంసాక్షి):** కృష్ణ మండలం కృష్ణ గ్రామం నుంచి అక్రమంగా అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న టిప్పర్ ను పోలీసులు శుక్రవారం సీజ్ చేశారు. ఉదయం అందాజా ఆరు గంటల సమయంలో కృష్ణ పోలీస్ కృష్ణ గ్రామంలో గస్తీ తిరుగుతుండగా ఒక టిప్పర్ అనుమానాస్పదంగా వెళుతుండగా దానిని ఆపి చెక్ చేయగా దాన్ని నిండా ఇసుక ఉన్నది. ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా కృష్ణా నది నుండి కుసుమూర్తి గ్రామానికి తరలిస్తున్నందు వల్ల అట్టి టిప్పరు కెవ 53ఎఎ5392 ను స్టేషన్ కు తరలించి టిప్పర్ డ్రైవర్ వెంకటేశ్ పవర్, టిప్పర్ యజమాని యల్లాలింగ మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కృష్ణ ఎస్ ఐ నవీద్ తెలిపారు.

## జిల్లా దివ్యాంగుల సంక్షేమ అధికారి చొరవతో ట్రై సైకిళ్ల పంపిణీ



**నారాయణపేట జూలై10 (జనంసాక్షి):** దామరగిద్ద మండలంలోని అన్నాసాగర్ గ్రామంలో దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి అధికారులు స్పందించారు. గ్రామ 5వ వార్డు సభ్యుడు వడ్ల పరబ్రహ్మం దివ్యాంగ విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు పడుతున్న ఇబ్బందులు, అలాగే నడవడానికి ఇబ్బంది పడుతున్న ఓ దివ్యాంగ వృద్ధుడి సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలపై స్పందించిన జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి రాజేందర్ గౌడ్, క్షేత్ర స్థాయి అధికారి సాయి ప్రత్యేక చొరవ చూపారు. అధికారుల సహకారంతో శుక్రవారం అన్నాసాగర్ గ్రామానికి చెందిన దివ్యాంగ విద్యార్థిని, ఓ దివ్యాంగ వృద్ధుడికి ట్రై సైకిళ్లను అందజేశారు. ట్రై సైకిళ్లు అందడంతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం వ్యక్తమైంది. తమ సమస్యలను గుర్తించి పరిష్కరించిన అధికారులకు, అలాగే చొరవ తీసుకున్న వార్డు మెంబర్ వడ్ల పరబ్రహ్మంకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మోహన్ రాజ్, రమేష్ , యాదయ్య, హన్మప్ప , నరేష్ వృద్ధ ఆశ్రమం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా బాధ్యతల స్వీకరణ



**రాజోలి, జూలై 10 (జనంసాక్షి) :** రాజోలి పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్ఐగా ఎ.కిరణ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న కె.గోకారి వీఆర్‌పై గద్వాల జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ కిరణ్ కుమార్ మాట్లాడుతూ..ప్రజలకు అందుబాటులో ఉంటూ చట్టం, శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించి, ఏవైనా సమస్యలు ఉంటే నిర్భయంగా పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.

## వర్షపు నీటితో భూగర్భ జలాలు పెరుగుదల



**వడ్డేపల్లి, జూలై 10 (జనంసాక్షి):**
వర్షపు నీటిని ఒడిసి పట్టడం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని వడ్డేపల్లి మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి అన్నారు శుక్రవారం నాడు వడ్డేపల్లి మున్సిపల్ కార్యాలయం దగ్గర వర్షపు నీటి సంరక్షణ కార్యక్రమం పై అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు స్థానికులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు వర్షపు నీటిని వృధా కానివ్వకుండా పలు విధానాల ద్వారా సంరక్షించుకోవడం వలన భూగర్భ జలాల పెరుగుదలను పెంపొందించవచ్చని మొక్కలకు ఊపిరి పోయేవచ్చని ఆయన అన్నారు ప్రస్తుత క్రమంలో రోజురోజుకు భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని సంకేతాలు వస్తున్నాయని వాటికి అరికట్టేందుకు ప్రతి పౌరుడు తన బాధ్యతగా నీటిని పొదుపుగా వాడడం నీటి వృధాను అరికట్టడం వర్షపు నీటిని సంరక్షించడం తప్పనిసరిగా విధిగా పాటించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమాన్ని ప్రతి ఇంటిలో అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## బొప్పల్లి పీహెచ్‌సీపై ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఆకస్మిక తనిఖీ



**తెలకపల్లి, జూలై 10, (జనంసాక్షి):** ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు సమర్థవంతంగా అందుతున్నాయా అనే విషయాన్ని తెలుసుకునేందుకు నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి శుక్రవారం మండల పరిధిలోని బొప్పల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వార్డులు, ఔట్‌పేషెంట్ (ఓపీ) విభాగం, మందుల నిల్వలు, పరిశుభ్రత, వైద్య సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న చికిత్స తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, పరిశుభ్రతతో పాటు సేవల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేసి, ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

# వట్టిపల్లిలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ

**- ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలలో పాల్గొన్న ఎమ్మెల్యే**





**తెల్కపల్లి, జూలై 10, (జనంసాక్షి) :** మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ఒకే రోజు నిర్మాణం పూర్తయిన 9 ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహాల్లోకి అడుగు పెట్టిన కుటుంబాలను అభినందిస్తూ, పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల విశ్వాసానికి అనుగుణంగా నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, గ్రామ సర్పంచ్ విష్ణువర్ధన్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బంద పర్వతాలు, వెంకటయ్య గౌడ్, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ యాదయ్య, మాజీ ఎంపీటీసీ ఉమాదేవి కుమార్, మాజీ ఉప సర్పంచ్ నర్సింహ, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరచింత చేనేత సహకార సంఘం ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం

**మనచింత, జూలై 10(జనంసాక్షి):** శుక్రవారం మండలంలోని చేనేత సహకార సంఘం ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించారు. 13 సంవత్సరాల తర్వాత జరిగిన ఈ ఎన్నికల్లో అమరచింత చేనేత సహకార సంఘం బీజేపీ బలపరిచిన అభ్యర్థులు9కి 9 డైరెక్టర్ స్థానాలను కైవసం చేసుకుని క్లీన్ స్వీప్ సాధించింది. విజేతల వివరాలు: మహిళా విభాగం మహంకాళి సులోచన 440 ఓట్లు వై. నాగమణి 364 ఓట్లు
**పురుష అభ్యర్థులు :** తిరుమల రఘురామ్ 498 ఓట్లు, పారుపల్లి గోవర్ధన్ – 467 ఓట్లు, మ్యాదం కృష్ణయ్య – 420 ఓట్లు, తిరుమల రాఘవేంద్ర – 372 ఓట్లు, ఎంకంపల్లి శ్రీను – 359 ఓట్లు, వగ్గు వెంకటేష్ – 356 ఓట్లు, మేర్వ అనిల్ కుమార్ – 326 ఓట్లు ఈ విజయంతో అమరచింత చేనేత సహకార సంఘంపై బీజేపీ బలపరిచిన ప్యానెల్ విజయకేతనం ఎగరవేసి చరిత్ర సృష్టించింది. అనంతరం బిజెపి నాయకులు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.
వీధుల్లో ఊరేగింపు ర్యాలీ నిర్వహించారు.

## పిడిఎస్‌యు పిలుపు మేరకు ధన్వాడలో విద్యాసంస్థల బంద్ విజయవంతం



**ధన్వాడ, జూలై 10 (జనంసాక్షి):**
ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ పిలుపు మేరకు జూలై 10న నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతంగా జరిగింది. పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు బంద్‌కు సహకరించాయి.ఈ సందర్భంగా పిడిఎస్ యు నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మహేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధానాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలల విలీనాలు, మూసివేతలు నిలిపివేసి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు.అలాగే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించే సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బంద్‌కు సహకరించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాసంఘాలు మరియు ప్రజలకు పిడి ఎస్ యు తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు మండల నాయకులు పరశురాం, శివ, ప్రవీణ్, రమేష్, నరసింహ, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**- విద్యాసంస్థల సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్**



**తెలకపల్లి, జూలై 10(జనంసాక్షి):** రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా శుక్రవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల అధిక ఫీజులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ఉద్యమాలకు ఏఐవైఎఫ్ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు అఖిల, అనుష, శిరీష, చరణ్, సింధుజ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న జూపల్లి అరుణ్

**- దగడపల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



**చిన్నంబావి, జూలై 10 (జనంసాక్షి):** చిన్నంబావి మండలంలోని దగడపల్లి గ్రామంలో సుగూరి కళ్యాణి-విష్ణు దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూపల్లి అరుణ్ హాజరై రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించారు. అనంతరం కుటుంబ సభ్యులను అభినందించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై గ్రామ సమస్యలపై చర్చించారు. అలాగే అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, సీనియర్ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్, రామచంద్రారెడ్డి, బీచుపల్లి యాదవ్, జ్యోతి గౌడ్, చింతల వెంకటేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ



**మద్దూరు, జూలై 10 (జనంసాక్షి):** ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ(సర్) 2026 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు మద్దూరు మున్సిపాలిటీలో బిఎల్ఓ వరలక్ష్మి ఎన్యూమరేషన్ ఫారాలను తీసుకుంటున్నప్పుడు సమీక్షిస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ అధికారి అమరేందర్ శెట్టి, రికార్డు అసిస్టెంట్ అనంతయ్య పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా రోగులు, వృద్ధులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్ల పంపిణీ

**- అండపల్లి జలంధర్ రెడ్డి**




**అచ్చంపేట, జూలై 10 (జనంసాక్షి):** అనూష ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత అండపల్లి జలంధర్ రెడ్డి జన్మదిన వేడుకలను అమ్రాబాద్ మండలం, మాచారం గ్రామంలో గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు జలంధర్ రెడ్డిని భారీ గజమాలతో సత్కరించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు, బోల్గేట్‌పల్లి గ్రామ సమీపంలోని లేనిటీ ఫౌండేషన్ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను అందజేశారు. సమాజ సేవే నిజమైన పుట్టినరోజు వేడుకల ఉద్దేశమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కోరే రేణయ్య, రాంచందర్, దొడ్ల అంజి యాదవ్, జగన్, ఖాసీం, రామాంజనేయులు, వెంకటేష్, పర్వతాలు, శ్రీను తదితర గ్రామస్తులు పాల్గొని జలంధర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## విత్తన సేల్ యాప్‌లో నమోదు తప్పనిసరి.... లేకపోతే బోనస్ లేదు

**- విత్తన డీలర్లకు ఏవో డాకేశ్వర్ గౌడ్ ఆదేశాలు**




**చిన్నంబావి, జూలై 10 (జనంసాక్షి):** 7 సన్న రకాల వరి విత్తనాలను కొనుగోలు చేసిన రైతుల వివరాలను తప్పనిసరిగా విత్తన సేల్ యాప్లో నమోదు చేయాలని చిన్నంబావి వ్యవసాయ అధికారి (ఏవో) డాకేశ్వర్ గౌడ్ సూచించారు. శుక్రవారం చిన్నంబావి మండలంలోని వెలగొండ, దగడపల్లి గ్రామాల్లోని విత్తన డీలర్ల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 7 సన్న రకాల వరి విత్తనాలను విక్రయించిన ప్రతి డీలర్ ఆయా రైతుల వివరాలను విత్తన సేల్ యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే రైతులు కూడా తాము విత్తనాలు కొనుగోలు చేసిన డీలర్ వద్దకు వెళ్లి తమ వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. లేనిపక్షంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో వరి పంటకు అందించే బోనస్ పొందే అవకాశం ఉండదని హెచ్చరించారు. విత్తన డీలర్లు రైతుల వివరాల నమోదును నిర్లక్ష్యం చేయకుండా, నిబంధనల ప్రకారం తప్పనిసరిగా పూర్తి చేయాలని ఏవో డాకేశ్వర్ గౌడ్ స్పష్టం చేశారు.

## విద్యార్థులకు వాటర్ బాటిళ్ల వితరణ



**ఉర్కొండ, జూలై 10, (జనంసాక్షి);** ఊరుకొండ మండలంలోని రాచాలపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామంలోని సాఫ్ట్ వేర్ ఉద్యోగి అయినటువంటి ప్రశాంత్ రెడ్డి తండ్రి విక్రం రెడ్డి పాఠశాల విద్యార్థులకు 100 వాటర్ బాటిల్ లను వితరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట స్వామి మాట్లాడుతూ దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మా పాఠశాల అభివృద్ధిలో భాగస్వామి కావాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జగ్య ,జగదీష్ బాబు, లక్ష్మీనరసింహారావు, ప్రభావతి, గ్రామ పెద్దలు నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఊడిన పైకప్పు.. తప్పిన ప్రమాదం




**అయిజ, జూలై 10 (జనంసాక్షి):** అయిజ ఎంపీడీవో ఆఫీసులో కంప్యూటర్ గదిలో పైకప్పు ఊడిపడి అదృష్టవశాత్తు గదిలో ఎవరూ లేకపోవడం వలన ప్రమాదం తప్పినదని, బీజేపీ కార్యవర్గ సభ్యులు రామచంద్ర రెడ్డితెలిపారు. ఎంపీడీవో ఆఫీస్ ఎమ్మార్వో ఆఫీస్ నాసిరకం కట్టడం వలన గదులలో ఇదే సమస్య ఉన్నది. ఈజీఎస్ ఆఫీసు గానీ మరియు ఇతర గదులలో అతి త్వరలో ప్రమాదం జరిగే అవకాశం ఉన్నది.అయిజ పి హెచ్ సి లో కూడ గతంలో ఇదేవిధంగా పైకప్పు ఊడిపడి నది. అప్పుడు కూడా అదృష్టవశాత్తున ఎవరూ లేకపోవడం వలన భారీ ప్రమాదం తప్పినది. దీనితోపాటు యూ పి ఎస్ స్కూల్ లో కూడా దాదాపు అన్ని గదులలో ఇదే సమస్య ఉంది.అదేవిధంగా మండలంలో పలు కార్యాలయంలో బీసీ హాస్టల్ లో ఇదే సమస్య ఉంది. మండలంలో మరియు వివిధ గ్రామాలలో ఇదే సమస్య ఉన్నది.కాబట్టి సంబంధిత అధికారులు ,కలెక్టర్ పర్యవేక్షించి ఎక్కడ ఎక్కడ ఈ సమస్య ఉన్నదో డిస్మెంటల్ చేసి వాటి స్థానం లో నూతన భవనాలను నిర్మించి ఉద్యోగస్తులు విద్యార్థులు మరియు ప్రజల యొక్క ప్రాణాలు కాపాడాలని భారతీయ జనతా పార్టీ తరఫున కోరుతున్నాట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.దురదృష్టవశాత్తున ఏదైనా సరే ప్రాణ నష్టం జరిగితే దీనికి బాధ్యులు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నిశీచారు. ప్రాణ నష్టం జరగకముందే అధికారులు మేల్కొనిభవనాలను పునరుద్ధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఐజ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్ నాయకులు భీమన్న రామకృష్ణ, లక్ష్మన్న, శంకర్, మారెన్న, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాభావ పరిస్థితుల్లో పత్తి పంటను కాపాడుకోవాలి



**కేటీదొడ్డి, జూలై 10(జనంసాక్షి):** ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పత్తి పంట నీటి ఒత్తిడికి గురై నష్టపోయే ప్రమాదం ఉందని, దీనిని అధిగమించేందుకు రైతులు శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు పాటించాలని కేటీదొడ్డి మండల వ్యవసాయ అధికారి రాజవర్ధన్ సూచించారు. శుక్రవారం మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి కిరణ్‌తో కలిసి మండలంలోని పలు పత్తి పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా పంటల పరిస్థితిని పరిశీలించి, రైతులకు పలు సూచనలు చేశారు.

అనంతరం అధికారులు మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితుల్లో పత్తి పంటలో నీటి ఒత్తిడిని తగ్గించేందుకు కలుపు నివారణ అత్యంత ముఖ్యమన్నారు. పొలంలో కలుపు లేకుండా చూసుకోవడం ద్వారా నేలలోని తేమ వృధా కాకుండా సంరక్షించుకోవచ్చని తెలిపారు. పంటకు అవసరమైన పోషకాలను శాస్త్రీయంగా అందించడంతో పాటు, రైతులు తమ పొలాలను నిరంతరం పర్యవేక్షిస్తూ తెగుళ్ల ఉధృతిని గమనించాలన్నారు.ఒకవేళ వర్షాభావ పరిస్థితులు ఇలాగే కొనసాగితే రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని అధికారులు స్పష్టం చేశారు. మన ప్రాంత వాతావరణానికి అనుకూలమైన, తక్కువ కాలవ్యవధిలో తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని వివరించారు. వ్యవసాయ శాఖ సిద్ధం చేసిన కంటింజెన్సీ పంట ప్రణాళిక' ను రైతులు తప్పనిసరిగా అనుసరించాలని కోరారు.రైతులు ఎప్పటికప్పుడు స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించి, వారి సలహాల మేరకు సాగు పద్ధతులు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి రాజవర్ధన్ పిలుపునిచ్చారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో అధికారులతో పాటు స్థానిక రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మండలంలో విద్యుత్ అంతరాయం

**మల్దకల్, జూలై 10(జనంసాక్షి):** మండల విద్యుత్ శాఖ నిరంతరాయ నాణ్యమైన విద్యుత్ సరఫరాలో భాగంగా శనివారం మధ్యాహ్నం 2 నుండి 4:00 గంటల వరకు 132 /33 కె వి ఎస్ ఎస్ గద్వాల్ సబ్ స్టేషన్ నుండి వచ్చు 33 కె.వి,మల్దకల్,బిజ్వారం ఫీడర్ లో కొత్త 33/11 కె.విసబ్‌స్టేషన్ కు కొత్త 33 కె.వి లైన్ ఏర్పాటు చేయడము కొరకు.33/11 కేవి మల్దకల్ 33/11 కె.వి కాకులారం 33/11 కె.వి బుడిదిపాడు 33/11కె.వి బిజ్వారం సబ్ స్టేషను మెయింటెనన్స్ చేయటం జరుగుతుంది. కావున మల్దకల్,కుర్తిరావులచెరువు, పెద్దదొడ్డి, శేషంపల్లి, చెర్లగార్లపాడు, అమరవాయి,పాలవాయి, బూడిదిపాడు, అడివిరావులచెరువు, కాకులారం, బిజ్వారం, దాసరిపల్లి, మేకలసోంపల్లి, ఉలిగేపల్లి శనివారం 2:00 నుండి 04:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడిఈ గోవిందు, ఏఈ రాజేష్ తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు,రైతులు రైతుసంఘాలు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ వారితో సహకరించగలరని తెలియజేశారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు



**వెల్దండ, జూలై 10 (జనంసాక్షి):** వెల్దండ మండల కేంద్రంలో చెదురుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పోలే చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు వెల్దండ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి అనంతరం యువ నాయకుడు చంద్రశేఖర్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ముందు ముందు రాబోయే రోజుల్లో రాజకీయాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రామ్ రెడ్డి మాజీ సర్పంచ్ గుద్దటి ప్రభాకర్, మాజీ ఎంపిటీసీ చలిచీమల నిరంజన్, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య, వార్డు సభ్యులు సిర్సనగండ్ల శేఖర్, పిల్లి దేవేందర్,బిఆర్ఎస్ పార్టీ మాజీ యూత్ ప్రెసిడెంట్ జంగిలి యాదగిరి, బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొమ్ము నాగయ్య,బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పోలే అశోక్,మంగలగిరి సత్యం, ఈదులపల్లి జగన్,వెంకటయ్య, వార్డు సభ్యులు అశోక్,జోగు రవికుమార్, అంజి మాస్టర్,జంగిలి రవికుమార్,జంగిలి ప్రవీణ్,ఇస్లావత్ సక్రు నాయక్, బిట్టి సైదులు, ఏకుల శ్రీను,తుంగ శ్రీను, బాలయ్య బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొని ఒకరు మృతి



**చేర్యాల, జూలై 10(జనంసాక్షి) :** చేర్యాల ప్రధాన జాతీయ రహదారి ఏర్పడిన సమయం నుండి అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. జాతీయ రహదారిపై పట్టణంలో స్పీడ్ లిమిట్ తక్కువగా ఉన్నా వాహనాలు అధిక వేగంతో వెళ్లి అనేక ప్రమాదాలకు స్థావరంగా చేర్యాల పట్టణం ఏర్పడుతుంది. శుక్రవారం పట్టణ కేంద్రానికి చెందిన ఆకుల లక్ష్మయ్య(57) రోడ్డు దాటుతున్న సమయంలో వేగంతో వచ్చిన లారీ ఢీ కొనడంతో తీవ్రగా గాయపడ్డారు. గాయపడిన వ్యక్తిని స్థానికులు అబులెన్స్ లో చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్ కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. చేర్యాల పట్టణంలో తరచూ ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్న రహదారిపై వాహనాలు వేగం తగ్గించేందుకు ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రధాన కారణం అని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా పోలీసు యంత్రాంగం, రోడ్ సేఫ్టీ అథారిటీ వారు కలిసి చేర్యాల పట్టణంలో వాహనాల స్పీడ్ తగ్గించేందుకు సరైన ప్రణాళికలు రూపొందించాలని వాహనదారులు కోరుతున్నారు.

## తెర్పోల్ జడ్పీ హైస్కూల్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ

**కొండాపూర్, జూలై 10 (జనంసాక్షి):** మండల పరిధిలోని తేర్పాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ సంయుక్తంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, భోజన నాణ్యత, పరిశుభ్రత, మెనూ అమలును పరిశీలించారు.అనంతరం పాఠశాలలోని తరగతి గదులు, వాష్‌రూమ్ సౌకర్యాలు, తాగునీటి వసతులు, ఇతర మౌలిక సదుపాయాలను తనిఖీ చేశారు. పాఠశాలలో వాష్‌రూమ్‌లు పరిశుభ్రంగా ఉండటంతో పాటు పాఠశాల మౌలిక వసతులు మంచి స్థితిలో ఉన్నాయని అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.
విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని అధికారులు సూచించారు. పాఠశాల నిర్వహణపై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అభినందించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత.. మత్తు పదార్థాలపై అప్రమత్తత

- కల్వకుర్తి సీబీఎం పాఠశాల,కళాశాలలో షీ టీమ్ అవగాహన కార్యక్రమం

**కల్వకుర్తి,జూలై 10,(జనంసాక్షి):** మహిళలు, బాలికల భద్రతతో పాటు మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థుల్లో చైతన్యం కల్పించేందుకు నాగర్‌కర్నూల్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని సీబీఎం పాఠశాల, కళాశాలలో షీ టీమ్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శంకర్ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతోందన్నారు. అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడే వారితో పాటు వాటిని వినియోగించే వారిపైనా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నాగర్‌కర్నూల్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్న ఎస్పీ సంకల్పానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా 1908కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. షీ టీమ్ ఇన్‌చార్జి విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు, బాలికలపై జరిగే ఈవ్‌టీజింగ్, వేధింపులు, స్టాకింగ్, సైబర్ నేరాల నివారణకు షీ టీమ్ నిరంతరం పనిచేస్తోందన్నారు. బాధితులు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని, అవసరమైన వారికి కౌన్సెలింగ్‌తో పాటు చట్టపరమైన సహాయం అందిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి క్రమశిక్షణ, విలువలతో ముందుకు సాగితే మంచి భవిష్యత్తు సాధించవచ్చని సూచించారు.



సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల ఫోన్ కాల్స్, క్యూ ఆర్ కోడ్‌లు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలిపారు.
బాల్య వివాహాలు, మహిళల అక్రమ రవాణా, మద్యం, డ్రగ్స్, సోషల్ మీడియా వ్యసనాల దుష్పరిణామాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. మైనర్లు, లైసెన్సు లేనివారు, మద్యం సేవించిన వారు వాహనాలు నడపవద్దని, అనుమానాస్పద వ్యక్తుల సమాచారం ఉంటే పోలీసులకు లేదా షీ టీమ్‌కు వెంటనే తెలియజేయాలని కోరారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు ఆటపాటల ద్వారా వివిధ సామాజిక అంశాలపై విద్యార్థులకు చైతన్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఇన్‌స్పెక్టర్ భీమ్ కుమార్,సబ్ ఇన్‌స్పెక్టర్ కురుమూర్తి,షీ టీమ్ సభ్యులు,ఏహెచ్‌టీయూ సిబ్బంది,సీబీఎం కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## వామపక్ష విద్యార్థి సంఘాల విద్యాసంస్థలు బంద్ విజయవంతం

**నారాయణపేట, జూలై 10(జనంసాక్షి):** విద్యా రంగంలో సమస్యలను వెంటనే పరిష్కరించాల నీ డిమాండ్ చేస్తూ వామ పక్షాల విద్యార్థి సంఘాల విద్యాసంస్థల బంధు నారాయణపేట జిల్లాలో విజయవంతమైంది. ఈ బంద్ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు బి.వెంకటేష్ మాట్లాడుతూ విద్య రంగాన్ని బలోపేతం చేస్తానని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికీ మూడు సంవత్సరాలు గడుస్తున్నా విద్య రంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసిన పరిస్థితి కొనసాగుతున్నది. గత ఐదు సంవత్సరాలుగా విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ఇప్పటికీ ఇవ్వకపోవడం చాలా దుర్మార్గమైన విషయం. స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ పూర్తిగా రద్దు చేయాలని చట్టాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇంకొకపక్క ప్రైవేట్ విద్యా సంస్థలలో ఫీజులు నియంత్రణ లేకుండా విచ్చలవిడిగా వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను పూర్తిగా వేధిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.ప్రభుత్వ విద్య సమస్యల్లో విద్యార్థుల సంఖ్య రోజుకి పడిపోతూ మూసివేసే పరిస్థితికి చేరుకున్నదని దానికి ప్రధానంగా ప్రభుత్వ విద్యా సంస్థలలో సరైన వసతులు లేకపోవడమేనని మండిపడ్డారు. అధికారంలోకి రాకముందు ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి ఒకే డీఎస్సీ నిర్వహించి చేతులు దులుపుకున్నాడు అన్నాడు. నారాయణపేట జిల్లా



కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల పాడుపడిపోయి పాములు తేళ్లు తిరిగే కోటలో విద్యార్థులు చదువుకుంటున్నారనీ దాని పడగొట్టి నూతనంగా నిర్మించాలని అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన పట్టించుకోనీ పరిస్థితి కొనసాగుతున్నదని అన్నారు. దీని కారణంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు చదువుకోవడం కోసం ఇబ్బంది పడడమే కాకుండా అడ్మిషన్స్ కూడా రావడానికి భయపడుతున్నారనీ అన్నారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం వీటన్నిటి పైన చర్యలు తీసుకొని వెంటనే విద్యాసంస్థల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ లేనిపక్షంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి రోడ్డు ఎక్కడానికైనాసిద్ధపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు వివేక్, అజయ్, సత్తి, అరుణ్, మహేష్, వెంకటేష్, గణేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి దుందుభి వాగులో ఇసుక దందా..?

- మొల్గర గ్రామ పరిసరాల్లో భారీ ఇసుక దంపులు గవిచారణ చేపట్టాలని వాగు పరివాహక గ్రామాల ప్రజల డిమాండ్
- చర్యలు లేకుంటే ఆర్డీవో కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరిక

**ఉప్పునుంతల, (జనంసాక్షి):** ఉప్పునుంతల మండలం మొల్గర గ్రామ సమీపంలోని దుందుభి వాగు నుంచి గత పది రోజులుగా రాత్రి వేళల్లో ఇసుక తవ్వకాలు, రవాణా జరుగుతున్నట్లు వాగు పరివాహక గ్రామాల ప్రజలు ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి, అక్రమాలు జరిగి ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. స్థానికుల కథనం ప్రకారం, ప్రతిరోజూ రాత్రి 12 గంటల నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు జేసీబీల సహాయంతో ఇసుక తవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నట్లు తెలిపారు. మొల్గర గ్రామ పరిసరాల్లో పెద్ద మొత్తంలో ఇసుక దంపులు కనిపిస్తున్నాయని, ఇవి రాత్రి వేళల్లో తరలించిన ఇసుకేనని స్థానికులు ఆరోపించారు. అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా కారణంగా సహజ



వనరులు దెబ్బతింటున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖలు వెంటనే క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెలికితీయాలని, అక్రమాలు జరిగి ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే వాగు పరివాహక గ్రామాల ప్రజలు ఆర్డీవో కార్యాలయం ఎదుట శాంతియుత ఆందోళన చేపట్టనున్నట్లు హెచ్చరించారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- SIR కార్యక్రమాల పరిశీలన.. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



**కల్వకుర్తి,జూలై 10,(జనంసాక్షి):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను సరిచేసుకోవాలని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పిలుపునిచ్చారు.శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని 9,10,22వ వార్డుల్లో కొనసాగుతున్న SIR కార్యక్రమాలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. ప్రతి అర్హుడూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడంతో పాటు అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులు ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారాపూర్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం పట్టణానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కులను పంపిణీ చేశారు. 10వ వార్డులో నిర్వహించిన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కల్వకుర్తి పట్టణంలోని ప్రధాన రహదారులపై ఏర్పాటు చేస్తున్న నూతన వీధి విద్యుత్ దీపాల పనులను పరిశీలించి, పనులు నాణ్యత ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్, కౌన్సిలర్లు ఎజాస్, రాజేష్ కుమార్, చిత్తరి శ్రీనివాసులు, రమాకాంత్ రెడ్డి,చంద్రకాంత్ రెడ్డి,గణేష్ యాదవ్,ఏయా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ధన్వాడ రైతులకు ప్రభుత్వం ప్రత్యేక పత్తి విత్తనాల అందజేత

**ధన్వాడ, జూలై 10 (జనంసాక్షి):** పత్తి ఉత్పాదకత పెంపు మిషన్‌లో భాగంగా దగ్గర సాళ్ల పద్ధతి (90.30 సెం.మీ.)తో సాగుకు ప్రోత్సాహం -- ఆసక్తి గల రైతులు పాసుబుక్, ఆధార్ జిరాక్స్‌తో సంబంధిత ఏ ఈ ఓ ను సంప్రదించాలని వ్యవసాయ శాఖ వారు సూచించారు. ఉత్పాదకత పెంపొందించే మిషన్‌లో భాగంగా ధన్వాడ మండలంలో పత్తి నాటు విధానం (90.30 సెం.మీ.) ద్వారా పత్తి సాగును ప్రోత్సహించేందుకు మండలానికి ప్రత్యేక పత్తి విత్తనాలు అందాయి. ఈ నేపథ్యంలో నేడు ధన్వాడ రైతు వేదికలో రైతులకు పత్తి విత్తనాలను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ, పూర్తి పంటగా మరియు సాగునీటి కింద పత్తి సాగు చేసే రైతులు ఈ ప్రత్యేక విత్తనాలను సద్వినియోగం చేసుకొని దగ్గర సాళ్ల పద్ధతిలో సాగు చేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించాలని సూచించారు.
ఆసక్తి గల రైతులు తమ భూమి పాసుబుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి ను సంప్రదించి విత్తనాలను పొందవచ్చని తెలిపారు.
ప్రభుత్వం అందిస్తున్న ఈ విత్తనాలను ఇతర అవసరాలకు వినియోగించకుండా, ఉద్దేశించిన దగ్గర సాళ్ల పద్ధతి ద్వారా పత్తి సాగు కోసం మాత్రమే ఉపయోగించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ లక్ష్మయ్య గౌడ్, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నారాయణపేట సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటం

**- బిజెపి పట్టణ కార్యవర్గం నిర్ణయం**




**నారాయణపేట జూలై 10(జనంసాక్షి):** జిల్లా కేంద్రమైన నారాయణపేట ప్రజల కనీస మౌలిక వసతులను పట్టణ అభివృద్ధి కోసం రాజీలేని పోరాటం చేయాలని శుక్రవారం పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ అధ్యక్షతన జరిగిన సమావేశం నిర్ణయించింది.ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాయకులు నాగురావు నామాజి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగపాండురెడ్డి,బిజెపి జిల్లా అధ్యక్షులు కే సత్య యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.కార్యక్రమంలో నాగురావు నామాజి మాట్లాడుతూ నారాయణపేట భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నారాయణపేట లో ఏరియా ఆసుపత్రి ని తిరిగి ఏర్పాటు చేసేంత వరకుకృషి చేయాలని,జిల్లా ఆసుపత్రి అత్యాధునిక సదుపాయాలతో పాటు చిన్న పిల్లల ఆసుపత్రి కూడా వెంటనే ప్రజలకు అందుబాటులోకి వచ్చేవరకు విశ్రమించవద్దని రాజీ లేని పోరాటం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ పాండు రెడ్డి మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరు తమకు ఇచ్చిన ఎన్యుమరేషన్ ఫామ్ లను వ్రాసి వార్డులో ఉన్న బి ఎల్ ఓ లకు ఇచ్చి ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని ప్రతి ఓటును రక్షించుకోవాలి సూచించారు.బి జె పి జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా నాయకులు కార్యకర్తలు శ్రమించాలని అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు రఘురామయ్యా గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ కొండ శ్వేతా సత్య యాదవ్, వైస్ పర్సన్ మంజుల జి.ర్.రెడ్డి,జిల్లా.ప్రధాన కార్యదర్శి.తిరుపతి రెడ్డి,జిల్లాకోశాధి కారి సిద్ధి.వెంకట్ రాములు, జిల్లా కార్యదర్శి సుజాత, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కృష్ణ,పట్టణ ప్రధాన కార్యదర్శులు పరిగి.శ్రీనివాస్ రెడ్డి నక్క సత్యనారాయణ వద్దే దత్తు కౌన్సిలర్ల లు .అప్పిరెడ్డిపల్లి.రాము ప్రభాకర్ కమల పూర్.లక్ష్మప్ప.నాగమ్మ.అంబిక శ్రీనివాస్,పి నాయకులు.గోపాల్ యాదవ్ హన్మంతురావు ఆశప్ప కె.నర్సింలు .భారతమ్మ.మరియు జాజాపూర్ మణిశంకర్ పాల్గొన్నారు.

# పేదల స్వంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యం

**- కౌన్సిలర్ మహమ్మద్ షరీఫా బేగం ఖాజా**



**చేర్యాల, జూలై 10(జనంసాక్షి) :** పేదల స్వంతింటి కల కాంగ్రెస్ తోనే సాధ్యమని 12వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ షరీఫా బేగం ఖాజా అన్నారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని 12వ వార్డులో ఫహీమా కి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కొమ్మూరి ప్రతాపరెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఆ ఇల్లు కు శుక్రవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇల్లు లేని ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే సంకల్పంతో రేవంత్ రెడ్డి సహకారంతో ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న బృహత్తర కార్యక్రమంగా ఇందిరమ్మ ఇల్లు అని అన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు, కౌన్సిలర్ పోతిగంటి ప్రసాద్, కొమ్ము రాజేశ్వరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిమండ్ల వెంకటయ్య గౌడ్, శనిగారి బిక్షపతి, మాచర్ల వెంకట్, తుమ్మలపల్లి సంతోష్, యుండి అసద్, యాకూబ్ ,వార్డు అఫిసర్ అనిల్ హౌసింగ్ ఏఈ మోనిక, తదితరులు పాల్గొన్నారు.

# జీడిపల్లి అభివృద్ధే నా ధ్యేయం

**- సర్పంచ్ కెశీచ ఆంజనేయులు**
**- పాలకుడిగా కాదు... ప్రజల సేవకుడిగా పని చేస్తా**
**- రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా జీడిపల్లిని తీర్చిదిద్దడమే లక్ష్యం**



కల్వకుర్తి,జులై 10,(జనంసాక్షి): నాగర్కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలంజీడిపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని సర్పంచ్ కెశీచ ఆంజనేయులు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పాలకుడిగా కాకుండా ప్రజల సేవకుడిగా పనిచేస్తానని పేర్కొన్నారు. గ్రామానికి అవసరమైన రహదారులు, తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్య సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయడంతో పాటు గ్రామానికి అవసరమైన నిధులు, వనరులు సమకూర్చేందుకు సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తానన్నారు. రైతులు, మహిళలు, యువత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ ప్రతి రూపాయి గ్రామ ప్రయోజనాలకే వినియోగించేలా పారదర్శకంగా పనిచేస్తానని తెలిపారు. ప్రజల సహకారంతో తెలంగాణ రాష్ట్రంలోనే జీడిపల్లి గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ సేవాభావంతో ముందుకు సాగుతానని సర్పంచ్ కెశీచ ఆంజనేయులు పేర్కొన్నారు.

# శ్రీరామ్ లైఫ్ ప్రోత్సాహక బహుమతికి విద్యార్థిని ఎంపిక



**అయిజ, జులై 10 (జనంసాక్షి):** అయిజ మండలం ఉత్తనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కుమారి పి పవిత్ర ఎంపిక పట్ల గ్రామ ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.
2026 మార్చి పదో తరగతి ఫలితలలో జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విభాగంలో ప్రథమ స్థానాన్ని 577/600 సాధించడం జరిగింది. విద్యార్థిని పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అల్వాల్ సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అభినందించిన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ గద్వాల్ బ్రాంచ్ మేనేజర్ బుచ్చి రెడ్డి, బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సత్యనారాయణ. శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు ప్రకటించిన లక్ష రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతి త్వరలో ప్రకటించే తేదీ లో రవీంద్రభారతి, హైదరాబాద్‌లి లో జరిగే కార్యక్రమం లో విద్యార్థిని కి బహుమతి ప్రదానం ఉంటుందని బుచ్చిరెడ్డి ప్రకటించారు. ఈ విషయం ను పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థిని అభినందించరు .

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

**నారాయణపేట జూలై 10(జనంసాక్షి):** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా శుక్రవారం నారాయణపేట పట్టణంలో జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. కె. జయచంద్ర మోహన్ ప్రారంభించారు. ఈర్యాలీ ఆర్డీఓ కార్యాలయం నుండి పాత బస్టాండ్ సావర్కర్ చౌరస్తా వరకు కొనసాగింది.ఈ సందర్భంగా డా. కె.జయచంద్ర మోహన్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం ద్వారా 1 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలు, యుక్తవయస్కులకు ఆల్బెండాజోల్ మాత్రలు అందించడం ద్వారా నులిపురుగుల సమస్యను నివారించవచ్చని తెలిపారు. నులిపురుగుల వల్ల రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల మందగించడం, చదువులో ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు తలెత్తే అవకాశముందని చెప్పారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు జూనియర్ కళాశాలలలో అర్హులైన ప్రతి చిన్నారికి ఆల్బెండాజోల్ మాత్రలు తప్పనిసరిగా అందించేలా చర్యలు చేపట్టామని తెలిపారు. ఏ కారణం చేతనైనా ఈరోజు మాత్రలు తీసుకోలేని పిల్లలకు ప్రభుత్వం నిర్ణయించిన మాప్-అప్ దినం ఈ నెల 20 రోజు న మాత్రలు అందజేయ నున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయు లు,ప్రజలు ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించి అర్హులైన ప్రతి చిన్నారికి ఆల్బెండాజోల్ మాత్రలు వేయించేలా కృషి చేయాలని ఆయన కోరారు.ఈ అవగాహన ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, డాక్టర్ సిద్దప్ప డిప్యూటీ డిఎంహెచ్వో, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సాయిరాం, డాక్టర్ లక్ష్మీ కాంత్, వైద్యాధికారి డాక్టర్ తిరుపతి, ఆఫీసు సిబ్బంది, సూపర్వైజర్స్, ఏ ఎం ఎం,ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నగరాభివృద్ధి నిధులతో భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే సునీతారెడ్డి శంకుస్థాపన



**నర్సాపూర్, జులై 10 (జనంసాక్షి):** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో నగరాభివృద్ధి నిధులతో చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే వాకిటి సునీతారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భూగర్భ డ్రైనేజీ పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగంగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీరాజు యాదవ్, వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, కౌన్సిలర్ కండెల రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, నాయకులు సత్యం గౌడ్, రింగుల ప్రసాద్, భోగ శేఖర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



**కొల్చారం, జులై 10(జనంసాక్షి):** కొల్చారం మండలంలోని చిన్నగనాపూర్ గ్రామంలో ఎరుకల నాగమణి కి రూ .16500, మసిడి ఈశ్వర్ కు రూ.36,000, బి మానెయ్యకు రూ.35,000 సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను నర్సాపూర్ ఎమ్మెల్యే సహకారంతో టిఆర్ఎస్ నాయకులు పంపించేశారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్ నరేందర్ రెడ్డి, ఆర్ బాగా రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ పి రాజు గౌడ్, బొబ్బిలి సందీప్ కుమార్, మాజీ వార్డ్ మెంబర్లు కమ్మరి మల్లేశం, ఇమ్రాన్ బాబా, పులి బోయిన మల్లేశం, మంగలి శంకర్, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కమ్మరి ప్రభాకర్ , తదితరులు పాల్గొన్నారు.ది

## నూతన మండల అధ్యక్షుడిగా నియమితులైన టి. సువర్ణ మల్లన్న పాటిల్‌కు ఘన సన్మానం



**కోహీర్, జులై 10 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన టి. సువర్ణ మల్లన్న పాటిల్ గారిని కొత్తూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, టి. సువర్ణ మల్లన్న పాటిల్ గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, కార్యకర్తలందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంగమేశ్వర్, గౌస్ హుసేన్, కృష్ణ, రంగప్ప, అంజయ్య, ఎల్లప్ప, శేఖర్, షఫీ, రమేష్, షాదుల్లా తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని టి. సువర్ణ మల్లన్న పాటిల్ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఈఎఫ్ఎస్ డిజిటలైజేషన్ వేగవంతానికి గ్రామాల పర్యటన

**కొండాపూర్, జులై 10 (జనంసాక్షి):** ఈఎఫ్ఎస్ డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయడం లక్ష్యంగా కొండాపూర్ మండల తహసీల్దార్ మండల పరిధిలోని పలు గ్రామాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరుగుతున్న డిజిటలైజేషన్ పనులను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న వివరాలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత రెవెన్యూ సిబ్బందికి ఆదేశించారు. భూ రికార్డుల నమోదు, ధ్రువీకరణ, రికార్డుల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయి పరిశీలన చేపట్టాలని, అవసరమైతే గ్రామస్థులతో సమన్వయం చేసుకుని వివరాలను సేకరించాలని సూచించారు.?

## పనితీరే ప్రజల విశ్వాసానికి పునాది : జిల్లా ఎస్పీ సునిత రెడ్డి

- వార్షిక తనిఖీలో వనపర్తి సీఐ కార్యాలయాన్ని పరిశీలించిన ఎస్పీ
- పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రాధాన్యం.. పారదర్శక పోలీసింగ్‌తోనే ప్రజల విశ్వాసం పెరుగుతుంది






**వనపర్తి,బ్యూరో జూలై 10 (జనంసాక్షి):** జిల్లా పోలీసు కార్యాలయాల పనితీరే ప్రజల విశ్వాసానికి పునాదిగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం వనపర్తి సర్కిల్ కార్యాలయాన్ని ఆమె తనిఖీ చేసి రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు, కార్యాలయ పరిపాలనపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.

కార్యాలయానికి చేరుకున్న ఎస్పీకి డీఎస్పీ గిరిబాబు, సీఐ సుగంధ రత్నం పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీ కార్యాలయ ఆవరణలో మొక్క నాటారు. తనిఖీలో భాగంగా సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్, క్రైమ్ డైజెస్టర్, ప్రభుత్వ ఆస్తుల రిజిస్టర్, విలేజ్ రోస్టర్, పిటిషన్ రిజిస్టర్‌తో పాటు యూఐ, పీటీ, గ్రేవ్ కేసుల ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. సర్కిల్ పరిధిలో నమోదవుతున్న నేరాల తీరు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులు, వాటి దర్యాప్తు పురోగతిపై సీఐ సుగంధ రత్నం నుంచి వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి కేసు దర్యాప్తు నాణ్యతతో పాటు నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా స్వీకరించి పారదర్శకంగా విచారించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా లాంగ్ పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, పటిష్టమైన సాక్ష్యాధారాలతో దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు.

ప్రభుత్వ ఆస్తుల సంరక్షణ, కార్యాలయ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, డిజిటల్ నమోదు, సిబ్బంది క్రమశిక్షణ వంటి అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండరాదని స్పష్టం చేశారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా, స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ వేగవంతమైన, పారదర్శక సేవలు అందించడమే పోలీసు శాఖ విజయానికి నిజమైన కొలమానమని పేర్కొన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డీఎస్పీ గిరిబాబు, సీఐ సుగంధ రత్నం, డీసీఆర్‌బీ ఎస్సై శివకుమార్, వనపర్తి సర్కిల్‌కు చెందిన ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం



**చేర్యాల, జులై 10 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేర్యాల మండల కేంద్రంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ చేర్యాల మండల ప్రధాన కార్యదర్శి ఎస్కే యాసిన్ మట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ అధ్యాపక నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తాఅన్న రేవంత్ రెడ్డి మాటను వెనక్కి తీసుకోవాలని, విద్యాశాఖ మంత్రి ఏర్పాటు చేయాలని ప్రభుత్వ పాఠశాలను కళాశాలలను నిర్మాణం చేపట్టాలని, మధ్యాహ్న భోజనం నాణ్యతను పెంచి విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందించాలని నూతన జాతీయ విద్యా విధానం రాష్ట్రంలో అమలు చేయొద్దని మొదలైన డిమాండ్ తో ఈరోజు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలను తరగతులు బహిష్కరించి నిరసన కార్యక్రమం తెలియజేస్తామన్నారు. విద్యారంగా సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ చేర్యాల మండల నాయకులు పోతుగంటి ప్రశాంత్, గిరి అభినవ్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఇండస్ట్రియల్ చైర్మన్ తన్వీర్ సాబ్ నివాసంలో మాజీ జడ్పీటీసీ రాందాస్ గారి జన్మదిన వేడుకలు



**కోహీర్ జులై10 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా కోహీర్ మండల మాజీ జడ్పీటీసీ శ్రీ రాందాస్ గారి జన్మదినం సందర్భంగా మాజీ ఇండస్ట్రియల్ చైర్మన్ తన్వీర్ సాబ్ నివాసంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రాందాస్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ ఇండస్ట్రియల్ చైర్మన్ తన్వీర్ సాబ్, రాందాస్ గారు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవాభావంతో పనిచేసే నాయకుడని కొనియాడారు. ప్రజా సేవలో మరెన్నో విజయాలు సాధించాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి. సువర్ణ మల్లన్న పాటిల్, రహీమత్ బాయి, ఇక్బాల్, కృష్ణ, రాజు, వినోద్, వసంత్, పర్వేజ్, బాల్‌రాజ్, శ్రీకాంత్, తిమోతి, రత్నం, సన్నీ, ప్రభాకర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రాందాస్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.